ఈనాడు
ప్రకాశం
గురువారం 17 ఆగస్టు 2017 16 పేజీలు

తీగలేరు పరవళ్లు



చిన్నపాటి ఎర్రనీటి జలపాతంలా కనిపిస్తున్న ఈ దృశ్యం యర్రగొండపాలెం మండలం కొలుకుల సమీపంలోని తీగలేరు కాలువ వద్ద కనిపించింది. కాలువ అంచులు దాటి నీరు ప్రవహించింది. దీంతో వచ్చే నీరంతా ఇలా జలపాతంలా కిందకు దూకుతూ కనువిందు చేసింది. బుధవారం మండలంలో అత్యధికంగా 9 సెం.మీ. వర్షపాతం నమోదైంది. వాగులు పొంగాయి. చప్టాలపై నీరు ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. పంటలకు పూర్తిస్థాయిలో నీరు చేరింది. స్థానిక రైతన్నలు ఆనందంలో మునిగి తేలుతున్నారు.

– న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

కలెక్టర్ గారూ... కాస్త చూడరూ...!

- ఒంగోలు కార్పొరేషన్‌లో పట్టు తప్పిన పాలన... రాజకీయ నాయకులదే హవా
- అభివృద్ధి పనుల్లో అక్రమాల వెల్లువ
- ప్రత్యేకాధికారి దృష్టి సారిస్తేనే ప్రయోజనం



ఇంటికి పెద్దదిక్కు పట్టించుకోకుంటే... జట్టును నాయకుడు నడిపించకుంటే... ఆ వ్యవస్థలు దారి తప్పినట్టే... ప్రస్తుతం ఒంగోలు నగరపాలక సంస్థ పరిస్థితి అలాగే తయారైంది. పాలకవర్గం లేకపోవడంతో పరిపాలన బాధ్యత ప్రత్యేకాధికారి (కలెక్టర్) చేతిలోకి వెళ్లింది. ఆయన నగరపాలక సంస్థపై ఇంకా పూర్తి దృష్టి పెట్టకపోవడంతో రాజకీయ నేతల అనధికారిక పెత్తనం కొనసాగుతోంది. ఫలితంగా పరిపాలన గాడి తప్పింది. తిరుపతి కార్పొరేషన్ కమిషనర్‌గా పనిచేసిన అనుభవంతో కలెక్టరు దృష్టి పెడితే మంచి ఫలితాలు వస్తాయని ఆశించవచ్చు. – ఒంగోలు

ఇవిగో నిదర్శనాలు

- నగర పాలక సంస్థ పరిధిలోని 350 పైచిలుకు పనులకు ఇటీవల ఆమోదం తెలిపారు. ఈ పనుల్లో అధిక శాతం నామినేషన్ పద్ధతిలోనే కేటాయింపులు జరిగాయి. రాజకీయ నాయకులకు, వారి అనుచరులకు ఒక్కొక్కరికీ పది పనులు కూడా దక్కాయి. వీటి విలువ రూ. 25 కోట్లు. గత రెండేళ్లలో పనుల్లో నాణ్యత లోపిస్తున్నా చర్యలు లేవు. మరికొన్ని పనులనూ ఇలాగే కట్టబెడుతున్నారు.
- గత వేసవిలో నగరంలో తాగునీటిని అందించడానికి చలివేంద్రాలు నిర్వహించారు. అవి పట్టుమని 40 రోజులు కూడా పనిచేయలేదు. కానీ వీటి కోసం రూ. 16 లక్షల వ్యయం చూపారు. కేంద్రాల్లో మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించకున్నా ఇచ్చినట్లు రాసుకున్నారు. కేంద్రాలు ఒకపూటే నిర్వహించారు.
- నగర పాలిక పరిధిలోని భవనాల నిర్మాణాల అనుమతులకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇందుకు భిన్నంగా నేరుగా కలిస్తేనే పని జరుగుతోంది. ఒక్కో పనికి ఒక్కో ధర నిర్ణయించారు. అధికారుల బేరాలకు తలొగ్గితేనే పని జరుగుతోంది. రూ. 30 వేల నుంచి మిగతా 11లో »



నిర్మాణంలో ఉన్న సీసీ రహదారి



గాంధీ పార్కులో పాడైన నడకదారి

బిగుస్తున్న ఉచ్చు!

- కనపర్తి అక్రమాలపై కదిలిన అధికారులు
- తహసీల్దార్లతో విచారణ కమిటీ ఏర్పాటు

ఒంగోలు

నాగులుప్పలపాడు మండలం కనపర్తిలో ప్రభుత్వ భూముల అక్రమాలపై ఉచ్చు బిగుస్తోంది... ఈ వ్యవహారంలో రెవెన్యూ శాఖలోని మండలస్థాయి అధికారులు, సిబ్బంది కూడా పాత్ర ఉండడంతో వీటిని బయటపెట్టే పనిలో ఉన్నతాధికారులు నిమగ్నమయ్యారు. ఈ వ్యవహారంపై ఇటీవల 'ఈనాడు' వరుస కథనాలిచ్చిన సంగతి తెలిసిందే. అవినీతి జరిగిన రెండు కోణాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఉన్నతాధికారులు పటిష్ఠ ప్రణాళికతో విచారణకు సిద్ధమవుతున్నారు. ఈ భూముల కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన అధికారికి రాజకీయంగా, అధికారికంగా బలగం ఉండడంతో విచారణను అత్యంత నిఘాతో చేయిస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఓ డివిజన్ స్థాయి అధికారి పర్యవేక్షకుడిగా, ముగ్గురు తహసీల్దార్లతో కమిటీని మిగతా 11లో »

భూములు... నివేదికల పరిశీలన...!

అక్రమాల నిర్ధారణకు నియమించే కమిటీలోని సభ్యులు ముందుగా క్షేత్రస్థాయిలో భూములను పరిశీలిస్తారు. గ్రామంలో మొత్తం భూముల పరిస్థితి ఎలా ఉంది? అనుభవదారులు ఎవరు? రొయ్యల చెరువులు ఎవరి అధీనంలో ఉన్నాయి? అనే విషయాలను అధ్యయనం చేసి ఒక నివేదికను రూపొందిస్తారు. అనంతరం గ్రామానికి చెందిన ఆర్ఎస్ఆర్ పూర్వపు నకళ్లు, ప్రస్తుత అడంగల్ నకళ్లు, వెబ్‌ల్యాండ్‌లో గడచిన రెండేళ్లలో జరిగిన మార్పులు, ఎవరి ఖాతాలో లాగిన్ అయ్యి మార్పులు చేశారు? ఇలా అన్ని కోణాల్లో పరిశీలించనున్నారు. వెబ్‌ల్యాండ్‌లో మార్పుల ఆధారంగా సులువుగా అక్రమాలను బయటపెట్టవచ్చు. గ్రామానికి సంబంధించి వెబ్‌ల్యాండ్‌లో రెండేళ్ల వ్యవధిలో చాలామార్పులు జరిగాయి. గ్రామంలో 1550 సర్వే సంఖ్యలు ఉండడం, వాటిలోనూ ఉప డివిజన్‌లు అధికంగా ఉండడంతో ఈ ప్రక్రియకు సమయం పడుతుంది.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మినీ ట్రక్కు 3లో
మహిళా సమాఖ్యలకు వాహన రుణాలు! 8,9లో
అడుగుకో గొయ్యి.. అవినీతిదే పైచెయ్యి! 15లో
నిధులు వృథా.. పనులు చూస్తే వ్యధ 16లో

నేడే గొప్ప ప్రారంభం
మేఘన ఫ్యామిలీ రెస్టారెంట్ & దాబా A/c
వెజ్ & నాన్‌వెజ్
మంగమూరురోడ్డు,బైపాస్, ఒంగోలు
సెల్: 7675836250,9052274604
❖ అత్యాధునిక ఫ్యామిలీ రూమ్స్, కొత్త రుచులతో నేడు ప్రారంభం
❖ ఇండియన్ తందూరి, దమ్ బిర్యాని, ఫిష్ కర్రీ మా ప్రత్యేకత.
❖ 100 మంది వరకు కాన్ఫరెన్స్ హాల్ A/C సౌకర్యం కలదు.
ఫ్రీ హోం డెలివరి రూ॥ 500/- లు పైన
క్యాటరింగ్ సౌకర్యం కలదు
విశాలమైన కార్ పార్కింగ్ కలదు
నలూరి నారాయణరావు
నల్లూరి చంద్రశేఖర్, ఒంగోలు



పెద్దకర్మ
మంచి మనిషిగాపేరుగాంచి, ధర్మంగా, నీతి నిజాయితీగా ఇతరులకు సహాయపడుతూ బ్రతకటం మాకు నేర్పి, మమ్ములను ఉన్నతులుగా తీర్చిదిద్దిన మీరు లేని లోటు మరువలేము, ఎప్పటికీ మీ జ్ఞాపకాలతో... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ.శే. చావలి కృష్ణ గారు
జననం: 02-05-1951 మరణం: 24.07.2017
భార్య:- చావలి తులసమ్మ
కుమారులు- కోడళ్ళు: చావలి రాజేష్ - శోభారాణి, చావలి సుధీర్ - ప్రశాంతి
కుమార్తె - అల్లుడు: నగళ్ళ హరిణి - సురేష్
తమ్ముళ్ళు - మరదళ్ళు: చావలి సుబ్బారావు - ఆదిలక్ష్మి, చావలి రమేష్‌బాబు - పద్మజ, చావలి శ్రీనివాసరావు - అంజనదేవి, చావలి సురేష్‌బాబు - అనురాధ, చావలి శివప్రసాద్- శివకుమారి
చెల్లెలు- బావ: పాలేటి విజయనిర్మల - పాలేటి రామారావు
బావమరుదులు: కూకటి శ్రీధర్ - శైలజ, పెయ్యల కృష్ణారావు
తమ్ముడి కుమారులు- కోడళ్ళు: చావలి అమర్‌దీప్ - కల్పన, చావలి సందీప్ - ప్రగతి, చావలి వెంకటేష్ - అనూష, చావలి వరున్‌తేజ్, చావలి అరున్‌తేజ్, చావలి గోకుల్
కుమార్తెలు-అల్లుళ్ళు: మెట్టికోళ్ళ అనీల - వరప్రసాద్, మొరుబోయిన రమ్య - మురళి, బత్తుల శిరీష - కళ్యాణ్‌కృష్ణ, చావలి భావన, చావలి పార్వతీరమణి, చావలి అనూష
మనుమళ్ళు: చావలి శ్రీరామ్, చావలి వర్షిత్‌సాయి, నగళ్ళ చిరంజీవి, మెట్టికోళ్ళ వసుప్రద్ సాయి, మెట్టికోళ్ళ రేయంష్‌సాయి
మనుమరాళ్ళు: చావలి చార్విత, చావలి ఎన్విత, చావలి భవ్యశ్రీ, చావలి విహన్యసాయి, నగళ్ళ జాహ్నవి, మొరుబోయిన మోక్షిత, బత్తుల ఆద్యా
మేనల్లుళ్ళు: పాలేటి విక్రమ్ ఆదిత్య, కుకటి అఖిల్
మేనకోడళ్ళు: పాలేటి సుస్మిత, పాలేటి అలేఖ్య, కూకటి అలేఖ్య
పెద్దకర్మ: 17-8-2017 గురువారం ఒంగోలు చావలివారి వీధిలో గల మా స్వగృహం నందు జరుగును. కావున తెలియపరచడమైనది.
ఈనాడు ఒంగోలు సెల్: 8008709903

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

పేద ఎస్సీ మహిళలకు భూమి

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భూమి లేని ఎస్సీ మహిళలకు కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసి అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆమె ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశంలో మాట్లాడారు. భూమి కొనుగోలు పథకం ద్వారా వ్యవసాయ భూమిని రూ.5.15 లక్షలతో కొనుగోలు చేసే అవకాశాన్ని జీవో 118 ద్వారా నిర్దేశించిందని తెలిపారు. మెట్ట భూమి మూడు ఎకరాలు రూ.తొమ్మిది లక్షలు, మాగాణి సింగిల్ క్రాప్ రెండు ఎకరాలు రూ.12 లక్షలు, డబుల్ క్రాప్ మాగాణి భూమి రూ.15 లక్షలు యథార్థ విలువలో 75 శాతం రుణం, 25 శాతం



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నాగలక్ష్మి

ఎన్ఎస్ఎఫ్‌డీసీ కింద ఆరు శాతం వడ్డీతో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఎంపిక చేపట్టాలని అధికారులకు సూచించారు. నీటి లభ్యత ఉన్న భూమిని ఎంపిక చేయాలన్నారు. డ్వామా ద్వారా పంట సంజీవని, ఏపీఎంఐపీ ద్వారా డ్రిప్ స్ప్రింక్లర్లు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, డ్వామా, డీఆర్‌డీఏ, భూగర్భ పరిశోధన శాఖ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జయరామ్, వ్యవసాయ సంయుక్త సంచాలకులు మురళీకృష్ణ, ఉద్యానవన ఏడీ జెన్నమ్మ, డ్వామా ఏపీవో మీరావలి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి అంగన్‌వాడీ కొత్త భవనాల పూర్తి

- కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో కొత్తగా మంజూరైన అంగన్‌వాడీ భవనాలను సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ వి.వినయ్‌చంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత ఆర్థిక సంవత్సరానికి 482 అంగన్‌వాడీ భవనాలు మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిని ఆగస్టు ఆఖరు నాటికి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తవడానికి నాలుగు నెలలు మాత్రమే గడువు ఉందని చెప్పారు. పంచాయతీరాజ్ ఇంజినీర్లు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి మహిళా శిశు సంక్షేమశాఖకు అప్పగించాలన్నారు. మంజూరైన భవనాల నిర్మాణాలకు స్థలాల ఎంపిక అనుకూలంగా లేకపోతే ఈ నెల 17లోగా ప్రత్యామ్నాయం ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 144 అంగన్‌వాడీ భవనాలకు పంచాయతీల తీర్మానాలు రాలేదన్నారు. వెంటనే తీర్మానాలు చేసి సమస్యను పరిష్కరించాలన్నారు. అద్దె భవనాల్లో సంబంధిత కేంద్రాలుంటే అద్దె నిలిపివేయాలని తెలిపారు. సమావేశంలో పీఆర్ ఎస్ఈ చంద్రశేఖరయ్య, ఐసీడీఎస్ ఇన్‌ఛార్జి పీడీ లక్ష్మీదుర్గ, సీపీవో కె.తిరుపతి వెంకయ్య, డీపీవో ప్రసాదరావు, సీడీపీవోలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

సుబాబుల్‌కు గిట్టుబాటు ధర

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో సుబాబుల్, జామాయిల్ సాగు చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వి.వినయ్‌చంద్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం టన్ను కర్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రూ.నాలుగు వేలకు ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నారని, జామాయిల్ కర్ర టన్ను ధర రూ.2,700 పలుకుతోందని మార్కెటింగ్ ఏడీ రఫీఅహ్మద్ కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం ఐటీసీ భద్రాచలం, రాజమండ్రి పేపర్‌మిల్లుల వారు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో ఆశించిన ధర దక్కక రైతులు నష్టపోతున్నారని వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోజువారీ లావాదేవీలపై వివరాలను సమర్పించాలన్నారు. రెండు రోజుల్లో ప్రైవేటు వ్యాపారుల భాగస్వామ్యంపై ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించనున్నామని, ఆ తర్వాత ప్రభుత్వ ఉత్తర్వుల అమలుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వ్యవసాయశాఖ జేడీ మురళీకృష్ణ, ఆర్టీవో సుబ్బారావు పాల్గొన్నారు.

జిల్లాలో మెగా టూరిజం సర్క్యూట్

ఒంగోలు అర్బన్: జిల్లాలోని అన్ని పర్యాటక ప్రదేశాలను కలుపుతూ మెగా టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ వి.వినయ్‌చంద్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. టూరిజంకు సంబంధించిన పనులను వేగిరం చేయాలన్నారు. కొత్తపట్నంలో రూ.కోటి వ్యయంతో పర్యాటక పనులు పూర్తికానున్నట్లు చెప్పారు. పిల్లల ఉద్యానవనం శిథిలావస్థలో ఉందన్నారు. తీరప్రాంతంలో రెస్టారెంట్లు, కాటేజీలు ఇతర కట్టడాలను నిర్వహించేందుకు వీలుగా ప్రైవేటు వ్యక్తులకు టెండర్ ప్రక్రియ ద్వారా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏడాదికి నిర్వహణకు సంబంధించిన నిబంధనలను పక్కాగా తయారు చేయించి త్వరలోనే టెండర్ పిలిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. లీజు ప్రక్రియలకు సంబంధించిన మార్గదర్శకాలను సెప్టెంబరు 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భైవరకోన రూ.40 లక్షలు, త్రిపురాంతకం బాలత్రిపురసుందరీ దేవస్థానం పనులపై, సంగమేశ్వర స్వామి దేవస్థానం వద్ద డార్మెటరీ గురించి సమీక్షించారు. ఓడరేవు వద్ద కట్టడాలను సైతం టెండర్ ప్రక్రియ ద్వారా ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 25వ తేదీ నాటికి పర్యాటక పనుల డీపీఆర్‌లను రూపొందించి సమర్పించాలని పేర్కొన్నారు. గుండ్లకమ్మ వద్ద తలపెట్టిన పనుల డీపీఆర్ ఇవ్వాలని కోరారు. పర్యాటక అధికారి నాగభూషణం, డీఆర్‌డీఏ పీడీ మురళి, స్టెప్ సీఈవో రవి, ఆర్డీవో కమ్మ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నెక్ కోడిగ్రుడ్ల ధరలు

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥
నెక్ విజయవాడ ఆఫీసు. ఫోన్: 0866-6582559

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Sri క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారుచేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73959 09546, 80561 01021.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

ఆర్థిక పరంగా ఉన్నతి సాధించాలని కసిగా ఉన్నవారు ఉరిమే ఉత్సాహం కలవారు. స్త్రీ/పు సం॥ రియల్ ఎస్టేట్ రంగంలో మీకు ట్రైనింగ్ ఇస్తాం. మా ఖర్చులతో మీరు కోరినంత ఆదాయం ప్రకాశం, గుంటూరు, కృష్ణ జిల్లాలో గజం 600 నుండి 10 వే॥ వరకు. క్రొత్తవారికి ప్రాధాన్యత. 73863 75629, 98487 32291.

BUILDING & CONSTRUCTION

బడ్జెట్‌లో సకాలంలో వాస్తు & నిర్మాణ నాణ్యతతో డుప్లెక్స్ విల్లాస్, కమర్షియల్ మాల్స్ సకాలంలో వాస్తు & Sft ప్రకారం నిర్మించి ఇవ్వబడును. 8309883052/ 7989323821.

COMPUTER EDUCATION

Free Coaching Tally, DTP, Photoshop, Internet, Basics, Ms Office & c, c++, Java, Auto cad class Starts. Cell: 7337302571.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

Advertisement Enquiry
9701112824
8008709902
9652666030
8008709971

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

MARRIAGE SERVICES

బ్రాహ్మణ వధూవరుల తాజా జాబిత: అన్ని వయసుల వారికి, అన్ని శాఖలవారికి తెలుగులో ముద్రించబడినది. సంప్ర సెల్: 9966250595.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోం కేర్ సర్వీస్: వృద్ధులు, బెడ్ పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

JOBS

c, c++, Java, Hardware & Net working, Web designing, net, Autocad, Python, 3ds max, Revit, Minm Exp 1 to 2 years. Cell: 7337302571.

ఒంగోలు ప్రముఖ పిల్లల హాస్పటల్ నందు పనిచేయుటకు ANM/ GNM/ B.Sc నర్సింగ్ చేసిన లేడి నర్సింగ్ స్టాఫ్ కావలెను. Cell: 9949206385, 9618269632.

Hyd 5 Star Hotels లో క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్, సె॥గార్డ్స్, సూ॥వై॥ కావలెను. జీ॥ 12,000 - 16,000/- రూం + భోజనం ఫ్రీ చదువు లేకున్నా ✆ 8187842675/ 9010995511.

అర్జెంట్‌గా తోటలో కాపలాగా ఉండటానికి వాచ్‌మెన్ కావలెను & ఇంటిపని చేయుటకు మహిళ కావలెను. జీతం: 4000/- (ఉచిత గృహ వసతి) మర్కాపురం, వినుకొండ, గుంటూరు, హైదరాబాద్ ఏరియా కొరకు 9440050036/ 9676826433/ 9502075509

మా కంపెనీలో జాబ్ చేయుటకు 30 మంది యువకులకు అవకాశం- Q: 10th to డిగ్రీ (P/F), వేతనం కేటగిరినిబట్టి నిర్ణయించెదరు. రూమ్ ఫ్రీ, ఫీజ్ లేదు. ✆ 90100 76432.

ఐషర్ ట్రాక్టర్ షోరూం ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, అకౌంటెంట్ కావలెను. 2 వీలర్ కలవారికి ప్రాధాన్యత సంప్ర: 8185991122.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్‌వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Wanted కంప్యూటర్ ఆపరేటర్, సుజుకి షోరూమ్, అద్దంకి నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Qly: డిగ్రీ, MS Office. Ph: 9949732088.

SSBS ఇండస్ట్రీ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు కం., కంప్యూటర్ ఆపరేటర్, ఇన్‌ఛార్జ్లు, టీమ్ లీడర్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 15,000 - 20,000. ✆ 72860 55526, 70953 08439.

ప్రముఖ సంస్థ నందు Job చేయుటకు 10th, INTER, డిగ్రీ P/F యువకులు కావలెను. స్టైఫండ్ 8500 శిక్షణ అనంతరం 25 వేలు + బైక్ + ఫుడ్ + రూమ్ సదుపాయం కలదు. సం॥ సెల్: 9912380698.

అర్జంటుగా కావలెను. సింగరాయకొండలో సెక్యూరిటి గార్డ్ (జీతం: 5,500+ ఫ్రీ ఫుడ్), S.O: (జీతం: 8,500+ ఫ్రీ ఫుడ్), అద్దంకిలో S.O: (జీతం: 8,000+ ఫ్రీ రూం), సెక్యూరిటి ఆఫీసర్ (జీతం: 9,000+ రూంఫ్రీ) 8 గం॥లు డ్యూటి. సంప్ర: PESS, ఒంగోలు Cell: 8885566608, 9010906111, 9505801235.

FACULTY / TEACHERS

మార్కాపురంలోని ప్రముఖ విద్యాసంస్థలో 1 to Vth క్లాస్ బోధించుటకు Maths, Science, Hindi, English టీచర్లు కావలెను. సంప్ర: 8297816301, 9110754331.

MEDICAL

ఒంగోలు ప్రముఖ హాస్పటల్ నందు పిల్లల విభాగంలో షిఫ్ట్ డ్యూటి చేయుటకు B.Sc (Nursing)/ANM చేసిన స్టాఫ్ కావలెను. సంప్ర: 9908720192.



గృహనిర్మాణ లబ్ధిదారులకు సకాలంలో చెల్లింపులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి సకాలంలో పక్కా గృహ నిర్మాణ లబ్ధిదారులకు నగదు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ పీడీ ఎం.శ్రీనివాసరావు సూచించారు. స్థానిక జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పథకం కింద లబ్ధిదారులకు నగదు చెల్లింపుల విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుడికి ఉపాధి హామీ పథకం కింద రూ.55 వేలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించి 90 పని దినాలకుగాను రోజుకు గరిష్ఠంగా రూ.197 వరకు చెల్లించే అవకాశం ఉందన్నారు. లబ్ధిదారునికి వంద పని దినాలు పూర్తయితే ఆ కుటుంబంలోని మిగతా సభ్యుల పేర్లపై చెల్లించాలని వివరించారు. వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12 వేలు, గృహ నిర్మాణ సంస్థ ద్వారా రూ.మూడు వేలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కందుకూరు, ఒంగోలు, మార్కాపురం ఈఈలు వేణుగోపాల్, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు



కోళ్ల ఫారం ధర
బ్రాయిలర్ (వెన్‌కాబ్) (కిలో 1కి రూ.లలో)
హైదరాబాద్-76, కర్నూలు-76, విజయవాడ-78, తూర్పు, పశ్చిమ గోదావరి-77, చిత్తూరు-84, నెల్లూరు - 84, విశాఖపట్నం - 73, గుంటూరు -78, ఒంగోలు - 80.



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

అనుమానాస్పద స్థితిలో పూలవ్యాపారి మృతి


ఉరివేసుకుని మృతి చెందిన నాగూర్‌వలి

ఆర్టీసీ బస్టాండ్ కూడలి (కంభం), న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీప సంగావీధిలో నివాసం ఉంటున్న పూలవ్యాపారి నాగూర్‌వలి (21) మంగళవారం రాత్రి ఒంటి గంట సమీపంలో అనుమానాస్పద స్థితిలో ఉరివేసుకుని మృతి చెందాడు. ఎస్సై రామా నాయక్ కథనం ప్రకారం... కంభంలోని సాధు మియా వీధికి చెందిన నాగూర్‌వలి అర్బన్‌కాలనీకి చెందిన కాశింబిని ప్రేమించి 13 నెలల క్రితం వివాహం చేసుకున్నాడు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద పూలవ్యాపారం చేసేవాడు. ఆరు నెలలుగా ఆర్టీసీ బస్టాండ్ సమీప సంగావీధిలోని రంగనాయకస్వామి ఆలయం సమీపాన అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఇరువురి మధ్య చిన్నపాటి గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో నాగూర్‌వలి మంగళవారం రాత్రి మనస్తాపానికి గురై ఉరి వేసుకుని మృతి చెందాడని తెలిపారు. ఆయన అందరితో ఎంతో సరదాగా ఉండేవాడని, మృతి చెందడం ఏమిటని అంతా ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు అతని మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై మృతుని భార్య కాశింబిని ఎస్సై రామా నాయక్ విచారించారు. 'తాము ఎటువంటి గొడవ పడలేదని, తాను బాత్‌రూంకు వెళ్లి వచ్చే సరికి ఉయ్యాలకు ఉరి వేసుకుని వేలాడుతూ ఉన్నాడు. తాను ముడితీసి చుట్టుపక్కల వారిని పిలిచాను. ఇద్దరు వచ్చి అతన్ని కిందకు దించారు. వైద్యశాలకు తీసుకువెళ్లాలని ప్రాధేయపడినా ఎవరూ సాహసించలేదు. తాము గొడవపడ్డ 10 నిమిషాల్లో కలిసి పోయేవాళ్లం' అని ఆమె రోదించిందని ఎస్.ఐ. చెప్పారు. 'రాత్రి 11.15 సమయంలో ఫోన్ కాల్ వచ్చింది. మాట్లాడి వచ్చిన తర్వాత ఈ దారుణానికి పాల్పడ్డాడని ఆమె అంటుంది. చీరతో ఉరి వేసుకుంటే మృతి చెందే పరిస్థితి సంఘటన స్థలంలో కానరావడం లేదని' స్థానికులు చర్చించుకుంటున్నారు. పోలీసులు నాగూర్ వలి మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు భార్యా, భర్తల చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. అన్ని కోణాల్లో విచారణ ప్రారంభించారు. ఈ సంఘటనపై లోతుగా విచారణ చేపట్టనున్నట్లు ఎస్సై రామా నాయక్ తెలిపారు. మృతుడి తల్లి చాంద్‌బీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

గుర్తు తెలియని వ్యక్తి...


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

గుడ్లూరు, న్యూస్‌టుడే: వారం రోజుల కిందట ఏలూరుపాడు వద్ద రైల్వే వంతెన పైనుంచి పడి గాయపడిన గుర్తు తెలియని వ్యక్తి బుధవారం మృతి చెందాడని ఎస్సై వేమన తెలిపారు. రైల్వే వంతెనపై కూర్చొని మద్యం తాగుతున్న వ్యక్తి కిందకు పడిపోయాడు. అక్కడే ఉన్న స్థానికులు గుర్తించి కావలి ఆసుపత్రికి తరలించారు. అతను పరిసర ప్రాంతాలకు చెందినవాడు కాకపోవడంతో ఎవరూ రాలేదు. దీంతో పోలీసులే అతడిని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. అతను బుధవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడిని గుర్తించినవారు ఎవరైనా ఉంటే గుడ్లూరు ఎస్సై వేమన చరవాణి సంఖ్య 94406 27835ను సంప్రదించాలన్నారు.

కుటుంబ సమస్యలతో మహిళ ఆత్మహత్య

రాజానగరం(తాళ్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని రాజానగరంలో కుటుంబ సమస్యలతో మనస్తాపం చెందిన ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మేడగం రామకోటిరెడ్డి భార్య విజయ లక్ష్మి(40) దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. వీరి కుమార్తె ప్రవల్లిక ఒంగోలులోని రైజ్ కళాశాలలో ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసి ఉద్యోగం సాధించారు. ఆయన కుమారుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి గుంటూరు ఎన్నారై కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. అయితే ఇంజినీరింగ్ కళాశాలలో సీటు రావడానికి ర్యాంకు సాధించలేకపోయాడు. దీంతో ఇటీవల కెనడాలో ఉన్నత విద్యాభ్యాసం కోసం రూ. 9లక్షలు ఖర్చుచేశారు. సీటు రాకపోవడంతో విజయలక్ష్మి దిగాలు పడ్డారు. ఢిల్లీ సమీపంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులో చేరేందుకు వెళ్లిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డి బుధవారం తిరుగు ప్రయాణ మయ్యారు. దీంతో కుమారుడి చదువుపై కుంగిపోతూ ఆమె చికిత్స పొందుతోంది. దీంతోపాటు కుటుంబ సమస్యలు ఎక్కువ కావడంతో విరక్తి చెందారు. బుధవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో పంకా కొక్కేనికి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అనంతరం గుర్తించిన బంధువులు పోలీసులకు సమాచారం అందజేయడంతో ఎస్సై వి.మహేష్, సిబ్బంది సంఘటనా స్థలాన్ని సందర్శించారు. కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.


ఆత్మహత్యకు పాల్పడిన విజయలక్ష్మి

రైలు నుంచి జారి పడి...

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఒంగోలు జీఆర్పీ పరిధిలోని రాపర్ల గేటు సమీపంలో బుధవారం వెలుగు చూసింది. సుమారు 35 ఏళ్ల వయస్సున్న యువకుడి మృతదేహాన్ని పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో గుర్తించిన రైల్వే సిబ్బంది ఒంగోలు జీఆర్పీ స్టేషన్‌కు సమాచారమిచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అయిదు రోజుల క్రితం రైలు నుంచి జారిపడి మృతి చెంది ఉండొచ్చని భావిస్తున్నారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి గుర్తుపట్టడానికి వీలులేకుండా ఉంది. మృతుడిని గుర్తించేందుకు ఎటువంటి ఆధారాలూ లభించలేదు. హెడ్ కానిస్టేబుల్ ఎం.జె.కిషోర్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మినీ ట్రక్కు


గాయాల పాలైన వినుకొండ లక్ష్మమ్మ


తెనాలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెరికి పాములమ్మ

◗ 12 మందికి గాయాలు

పెదరావూరు(గ్రామీణ తెనాలి), న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీని మినీ ట్రక్కు ఢీకొనడంతో 12 మంది కూలీలు గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో తెనాలి-చందోలు రహదారిలో జగ్గడిగుంటపాలెం-పెదరావూరు మధ్య ప్రమాదం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా నుంచి మంగళవారం మధ్యాహ్నం కొందరు కూలీలు మినీ ట్రక్కు మాట్లాడుకొని వరినాట్ల పనుల కోసం చుండూరు మండలం పెదగాదెలవర్రు బయలుదేరారు. కొందరు కూలీలు క్యాబిన్లో కూర్చోగా మిగిలిన వారంతా ట్రక్కులో కూర్చున్నారు. గుంటూరు దాటాక అందరూ నిద్రలోకి జారుకున్నారు. బుధవారం తెల్లవారుజామున తెనాలి దాటాక పెదరావూరు వంతెన సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీ వెనుక భాగాన్ని ట్రక్కు బలంగా ఢీకొంది. దీంతో ట్రక్కు క్యాబిన్ నుజ్జునుజ్జయ్యింది. వాహనంలో ఉన్న కూలీలు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుల ఆర్తనాదాలతో సమీపంలోని నివాసగృహాల వారు రహదారిపైకి వచ్చారు. గాయాలపాలైన వారిని వైద్యశాలకు తరలించే ప్రయత్నం చేశారు. మూడునెలల కిందట వివాహం చేసుకున్న మల్లంపేటకు చెందిన సాగర్‌బాబుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇతనిని 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు అక్కడి నుంచి గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాద సమయంలో మినీ ట్రక్కులో 23 మంది ఉన్నట్లు సమాచారం. కాంతి తిరుపతయ్య(కట్టకిందపల్లె), రాశెట్టి ఆశీర్వాదం, వెంకటమ్మ దంపతులు(కొచ్చర్లపాడు), పెరికి పాములమ్మ, వినుకొండ లక్ష్మమ్మ(కొచ్చర్లకొండ), గోన శౌరమ్మ(వల్లభనేనిపల్లె)లకు గాయాలయ్యాయి. వీరందరూ తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. కలవాయి నాగరాజు, ఆర్లగడ్డ పెదపిచ్చయ్య, చీకటి వెంకటరమణ(బసివిరెడ్డిపల్లి) కారె వెలుగొండమ్మ(కట్టకిందపల్లె)లతో పాటు మరొకరికి చిన్నపాటి దెబ్బలు తగిలాయి. ట్రక్కు డ్రైవర్‌కి తోడుగా వచ్చిన అతని స్నేహితుడికి(పేరు తెలియదు) గాయాలు అవడంతో గుంటూరు తరలించారు. ట్రక్కు డ్రైవర్ కోటేశ్వరరావును తెనాలి తాలూకా పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. తెనాలి తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


ప్రమాదంలో ధ్వంసమైన మినీ ట్రక్కు

పిచ్చి కుక్క దాడిలో పది మందికి గాయాలు



గాయపడిన పూజిత, కాశయ్య

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పిచ్చి కుక్క దాడిలో పది మందికి గాయాలైన సంఘటన పెద్దదోర్నాలలో బుధవారం జరిగింది. సంఘటనలో పెద్దదోర్నాలకు చెందిన సంజయ్, పి.బానుశంకర్, జయశ్రీ, వెంకటనారాయణ, శివమణి, మనోజ్, దేవదానం, చిన్నదోర్నాలకు చెందిన కె.రాజేష్, తిమ్మాపురానికి చెందిన ఎం.కాశయ్య, నల్లగుంట్లకు చెందిన కాకర్ల పూజితలు గాయపడ్డారు. పిచ్చి కుక్క పెద్దదోర్నాలలోని నటరాజ్ కూడలి, రామాలయ వీధులతో పాటు పలు వీధుల వెంట సంచరిస్తూ ప్రజలపై దాడి చేసింది. సమాచారం తెలుసుకున్న పంచాయతీ సిబ్బంది దానిని పట్టుకుని చంపారు. గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం అందించారు.

కొనసాగుతున్న మౌన పోరాటం


భర్త ఇంటి ముందు కూర్చుని ఉన్న మౌనిక, ఆమె తల్లి

కందుకూరుపట్టణం, న్యూస్‌టుడే: భర్త, అత్తమామలు ఆదరించడం లేదని పూనాటి మౌనిక అనే వివాహిత తన భర్త ఇంటి ముందు మౌన పోరాటానికి దిగిన సంగతి తెలిసిందే. గత నాలుగు రోజులుగా వర్షంలో తడుస్తూ పట్టుదలతో భర్త ఇంటి ముందే కూర్చుని ఉంది. ఆమెను పరామర్శించేందుకు వెళ్లిన పలువురు మహిళా సంఘాల ప్రతినిధులను తనకు న్యాయం చేయాలని కోరుతోంది. బుధవారం చైల్డ్‌లైన్ ప్రతినిధి సాగర్ నచ్చజెప్పినా ప్రయోజనం లేకపోయింది. తనకు న్యాయం జరిగే వరకు ఇక్కడే కూర్చుంటానని మౌనిక చెప్తుంది.

విద్యుదాఘాతానికి గురైన విద్యార్థినులకు పరామర్శ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి గురైన కందుకూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినులను డీఈవో విజయభాస్కర్ బుధవారం పరామర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం సమయంలో కందుకూరు కేజీబీవీకి చెందిన విద్యార్థులు యామిని, మేఘన జాతీయ జెండా స్తంభాన్ని తీస్తూ మంగళవారం విద్యుదాఘాతానికి గురయ్యారు. వీరిద్దరిని మెరుగైన చికిత్స కోసం ఒంగోలులోని రిమ్స్‌కు తరలించారు. క్షతగాత్రులను డీఈవో విజయభాస్కర్, సర్వశిక్షా అభియాన్ పీవో సుధాకర్ పరామర్శించారు.

పొలంలో పురాతన విగ్రహాలు లభ్యం


పోలీసులు స్వాధీనం చేసుకున్న కంచు విగ్రహాలు

అల్లూరు (కొత్తపట్నం గ్రామీణం): అల్లూరు గ్రామంలో రాతికింద చెంచురామయ్య అనే రైతు పొలంలో పురాతన కంచు విగ్రహాలు బయట పడ్డాయి. బుధవారం మధ్యాహ్నం ఆయన తన పొలంలో విత్తనాలు ఎద పెట్టేందుకు వెళ్లినప్పుడు ఒక గోతం కనిపించింది. ఆ రైతు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ ఆంజనేయులు తన సిబ్బందితో పొలం వద్దకు వెళ్లారు. గోతం తాడు విప్పి చూడగానే అందులో మూడు కంచు విగ్రహాలు కనిపించాయి. పురాతనమైనవిగా కనిపిస్తున్న ఆ విగ్రహాల్లో రెండింటికి చేతులు, మరో దానికి కాళ్లు సగం విరిగి ఉన్నాయి. ఇటీవల రైతు పొలం దున్నినప్పుడు ఇవి లేవని, గత రెండు మూడు రోజుల్లోనే ఎవరో వీటిని ఇక్కడ పారవేసి ఉంటారని సమాచారం. పోలీసులు ఆ మూడు విగ్రహాలను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచారు.

పండ్లతోటల సాగు లాభదాయకం



సదస్సులో మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పండ్లతోటల సాగు రైతులకు లాభదాయకమని విశ్రాంత శాస్త్రవేత్త డి.సత్యనారాయణరెడ్డి సూచించారు. స్థానిక పాత రిమ్స్‌లోని ఉద్యానశాఖ కార్యాలయంలో బుధవారం రైతులకు పండ్లతోటల సాగు- సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం పండ్లతోటల పెంపకంపై రైతులను ప్రోత్సహిస్తోందన్నారు. రైతులు పొలంలో పంట కుంట తవ్వకం చేపట్టాలన్నారు. నిల్వ ఉన్న వర్షపు నీటిని బిందుసేద్యం ద్వారా పంట పొలాలకు తడి అందించుకోవచ్చని చెప్పారు. పండ్ల తోటల సాగుకు అవసరమైన పనిముట్లను ప్రభుత్వం రాయితీపై అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ శిక్షణ కేంద్రం ప్రధానాచార్యులు ఈదర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

నిధులు మంజూరు

రాచర్ల, న్యూస్‌టుడే : ఉపాధిహామీ పథకం కింద రాచర్ల మండల ఉన్నత పాఠశాలల్లో ఆటస్థలాల అభివృద్ధికి రూ.3.96 లక్షలు మంజూరయ్యాయని ఎంపీడీవో అరుణాదేవి, ఏపీవో మహాలక్ష్మి తెలిపారు. రాచర్ల, ఆకవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ కోర్టులను ఈ నిధులతో అభివృద్ధి చేస్తారని చెప్పారు.

రేపటి నుంచి నాయకత్వ లక్షణాలపై శిక్షణ

రాచర్ల, న్యూస్‌టుడే : శ్రీరవిశంకర్ విద్యామందిర్‌లో నాయకత్వ లక్షణాలపై 18 నుంచి శిక్షణ ఇస్తామని యోగా టీచర్ బి.ఎస్.నారాయణరెడ్డి తెలిపారు. గ్రామీణాభివృద్ధి, నాయకత్వ లక్షణాలు, యోగాసనాలు, గోఆధారిత వ్యవసాయం తదితర అంశాలపై తర్ఫీదు ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని చెప్పారు.

రాళ్లుతేలిన రహదారులు

పెద్దఓబినేనిపల్లిలో సమస్యల తిష్ట

గ్రామ దర్శిని

పెద్దఓబినేనిపల్లి (బేస్తవారపేట), న్యూస్‌టుడే :

పెద్దఓబినేనిపల్లి అంతర్గత రహదారులు రాళ్లు తేలి అధ్వానంగా ఉన్నాయి. దీంతో గ్రామస్థులు నడవడానికే ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ జనాభా సుమారు 2 వేల మందికాగా పది వార్డులున్నాయి. విసిరేసినట్లుగా నాలుగు చోట్ల ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. వేర్వేరుగా రెండు ఎస్సీ కాలనీలు, ఒంగోలు వెళ్లే రహదారి పక్కన కొన్ని ఇళ్లు, పాత ఊరిలో మరికొందరు నివాసం ఉంటున్నారు. పంచాయతీలో రెట్లపల్లి, మోటుపల్లిలు మజారా గ్రామాలుగా ఉన్నాయి. ఎస్సీ కాలనీల్లో సరైన రోడ్లు లేవు. చుట్టూ ముళ్ల చెట్లు పెరిగిపోవడంతో రాత్రి వేళల్లో విషపురుగులు వస్తున్నాయి. వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు. ట్యాంకర్లతో మంచినీరు సరఫరా చేస్తున్నా సరిపోవడం లేదని గ్రామస్థులు అంటున్నారు. పాత ఊరికి సమీపంలో ఉండే కాలనీలో బోరుకు కొద్దిగా నీరు వస్తోంది. దాని చుట్టూ ఫ్లాట్‌ఫారం లేక నీటిలోనే బిందెలు పెట్టుకొని పట్టుకోవాల్సి వస్తోందంటున్నారు.



నడవడానికి వీలులేని రహదారి



మురుగునీటిలోనే మంచి నీరు పట్టుకుంటున్న దృశ్యం



పాత ఊరిలో రహదారిపై నిలిచిన మురుగు

దోమల బెడద అధికం

పాత ఊరిలో సరైన రహదారులు, మురుగు కాలువలు లేక చీకటి పడితే దోమల బెడద అధికమవుతోందని, రాత్రివేళల్లో నిద్ర పట్టడంలేదని వాపోతున్నారు. చిన్న వాన కురిసినా రోడ్లపై నీరు నిలుస్తోంది. వీధి దీపాలు పగలు కూడా వెలుగుతున్నాయి. తరచూ కాలిపోతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. పాత ఊరికి సిమెంట్ రహదారి మంజూరైందని త్వరలో నిర్మాణం ప్రారంభమవుతుందని పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు. ఎస్సీ కాలనీలకు రహదారులు మంజూరు కాలేదని చెప్పారు. వీధి దీపాల సమస్య పరిష్కరిస్తామన్నారు.



తూకం మిషన్‌ను పరిశీలిస్తున్న తూనికలు కొలతల అధికారి కొండారెడ్డి

మిర్చి దుకాణాల తనిఖీ

రూ.30 వేల జరిమానా

గిద్దలూరు పట్టణం : గిద్దలూరు వివేకానందకాలనీ, కృష్ణంశెట్టిపల్లె మిర్చి వ్యాపారుల కేంద్రాలను మార్కాపురం తూనికలు కొలతలశాఖ అధికారి కొండారెడ్డి బుధవారం తనిఖీలు చేపట్టారు. ఆరుగురు మిర్చి కొనుగోలు వ్యాపారులు తూకాల యంత్రాలకు సీలు వేయించుకోకపోవడంపై కేసులు నమోదు చేశారు. ఆ యంత్రాల్లో వ్యత్యాసం ఉండటంతో కాటాను స్వాధీనం చేసుకుని ఒకొక్కరికీ రూ. 5 వేల వంతున రూ. 30 వేల జరిమానా వసూలు చేశారు. వ్యాపారులు తూకాల్లో రైతులను మోసం చేసినట్లయితే తమకు ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తూనికలు కొండారెడ్డి హెచ్చరించారు. తూకాల్లో మోసాలు జరిగినట్లయితే రైతులు చరవాణి నెంబరు 94402 19842 ఫోన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

కంభం, న్యూస్‌టుడే : స్థానిక కాపువీధికి చెందిన కృష్ణంశెట్టి రంగయ్య (56) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు చంద్రన్న బీమాలో మట్టి ఖర్చులకు నామిని అయిన ఆయన కుమార్తె రమాదేవికి రూ.5వేల నగదును బీమా మిత్ర పద్మ, ఎంపీటీసీ సభ్యుడు చిక్కుడు రోశయ్య చేతుల మీదుగా అందించారు. గ్రామసంఘం అధ్యక్షురాలు రంగలక్షమ్మ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇడమకల్లు (కొమరోలు గ్రామీణం) : పేద ప్రజలకు ఆపత్కాలంలో సహాయం అందించడానికి ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పథకం పేదలకు వరమని ఇడమకల్లు సర్పంచి మూర్కా రాజేశ్వరి తెలిపారు. గ్రామానికి చెందిన గోపవరపు సుబ్రహ్మణ్యం ప్రమాదవశాత్తు సోమవారం మృతి చెందారు. చంద్రన్న బీమా కింద నమోదయిన సుబ్రమణ్యం భార్య మహలక్ష్మికి తాత్కాలిక మట్టి ఖర్చుల కింద రూ.5వేల నగదును బుధవారం ఆమె చేతులు మీదుగా నగదును అందించారు. బీమా మిత్ర అరుణ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి యువత చేయూత అభినందనీయం

రాజుపాలెం (కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే : రాజుపాలెం గ్రామాభివృద్ధికి యువత చేయూత ఇవ్వడం అభినందనీయమని పీహెచ్‌సీ వైద్యాధికారిణి కె.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. గ్రామానికి చెందిన 'సాంఘిక సేవా సమితి' ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 60 మందికి సమకూర్చిన బూట్లు, సాక్సు, టై, బెల్టులను బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అందించారు. సర్పంచి లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యురాలు గోడి లక్షమ్మ, ఉపాధ్యాయుడు సిద్ధయ్య, జన్మభూమి కమిటీ సభ్యుడు ఉప్పు శేఖర్, సేవా సమితి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థికి బూట్లను అందిస్తున్న వైద్యాధికారిణి శ్రీలక్ష్మి

పత్తిలో తెల్లదోమ నివారణకు సూచనలు

రావిపాడు, ఔరంగబాద్ (కంభం), న్యూస్‌టుడే : పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి మీరయ్య తెలిపారు. బుధవారం మండలంలోని రావిపాడు, ఔరంగబాద్ గ్రామాల్లో ఆయన పత్తి పంటను పరిశీలించారు. పంటకు ఆశించిన తెల్లదోమను గుర్తించారు. నివారణ చర్యలను చెప్పారు. రావిపాడు ఎంపీటీసీ సభ్యుడు పుల్లయ్య, ఏఈఓ రామకృష్ణ, ఎంపీఈఓ కవితాబాయి, రైతులు పాల్గొన్నారు.

అర్ధవీడు : రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని వ్యవసాయ అధికారి మహమ్మద్ అన్నారు. బుధవారం పాపినేనిపల్లి, అంకభూపాలెం గ్రామాల్లో ఆయన పొలం పిలుస్తోంది నిర్వహించారు. పత్తి పంటలను పరిశీలించి, సాగుపై మెలకువలను సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి పొట్టెయ్య, ఎంపీఈవోలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బిడియం లేకుండా మాట్లాడితేనే ఆంగ్ల నైపుణ్యం

కొమరోలు, న్యూస్‌టుడే : భయం, బిడియం లేకుండా మాట్లాడుతుంటేనే ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడగలుగుతారని తెలంగాణ రాష్ట్రం ఖమ్మంనకు చెందిన కాకతీయ స్పోకెన్ ఇంగ్లీషు అవగాహన సంస్థ అధ్యక్షుడు శ్రీనాథ్ అన్నారు. కొమరోలు ఎస్‌బీఎన్‌ఆర్‌ఎం ఎయిడెడ్ పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆంగ్లంలో మాట్లాడడంపై బుధవారం అవగాహన కల్పించారు. ఆంగ్లాన్ని ఎంత గొప్పగా రాసినా రాత మాత్రమే మెరుగుపడుతుంది. మాట్లాడటం ఏమాత్రం మెరుగుపడదని చెప్పారు. ముందుగా నిత్యజీవితానికి సంబంధించి మన చుట్టూ ఉండే విషయాలపై కొన్ని వాక్యాలుగా మాట్లాడటం అలవాటు చేసుకుంటే క్రమంగా సులభంగా మాట్లాడగలుగుతారని తెలిపారు. ఇందుకు ఉపాధ్యాయులు చొరవ తీసుకుని విద్యార్థులతో మాట్లాడించి, వారికి తెలియని అంశాలపై అనుమానాలను నివృత్తి చేయాలని వివరించారు. హెచ్.ఎం. సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గిద్దలూరు విద్యాశిక్షణ కళాశాల అధ్యాపకులు హనుమంతరెడ్డి పాల్గొన్నారు.



స్పోకెన్ ఇంగ్లీషుపై సూచనలిస్తున్న రచయిత శ్రీనాథ్

చీరల పంపిణీ

కొమరోలు, న్యూస్‌టుడే : గిద్దలూరు ఆవోపా ఆధ్వర్యంలో 28 మంది పేద ఆర్య వైశ్య మహిళలకు బుధవారం పంపిణీ చేశారు. కొమరోలు వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో బుధవారం సాయంత్రం జరిగిన గిద్దలూరు ఆవోపా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, నాయకులు పీరయ్య, వెంకటసుబ్బయ్య, ఆలయ కమిటీ కార్యవర్గ ప్రతినిధులు ఎం.శ్రీనివాసులు, బ్రహ్మయ్య, స్థానిక ఆవోపా నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

గిద్దలూరు పట్టణం : గిద్దలూరు నగరపంచాయతీ బాలసదన్ వసతిగృహంలో ఉంటున్న విద్యార్థినులకు యువ ప్రగతి పథం సభ్యులు సమకూర్చిన పెన్నులు, పెన్సిల్లు బుధవారం ఉదయం పంపిణీ చేశారు. యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఫరూక్, సంస్థ సభ్యులు జగదీష్, నాగదాసరి కిరణ్‌బాబు, రమేష్, పగిడి వెంకటరత్నం, అన్నం వెంకటేష్ పాల్గొన్నారు.

దళితులకు వెంటనే క్షమాపణ చెప్పాలి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : కడప జిల్లా జమ్మలమడుగులో మంగళవారం మార్కెటింగ్‌శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని వైకాపా ఎస్సీ సెల్ కార్యదర్శి సగినాల సాయిలు డిమాండ్ చేశారు. ఆయన బుధవారం గిద్దలూరు నగరపంచాయతీలోని వైకాపా కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఆయన క్షమాపణ చెప్పకపోతే మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పాల్ ప్రతాప్, రాచర్ల మండల వైకాపా నాయకుడు యామా సంజీవయ్య, బొప్పూరి మత్తయ్య, దాసరి సుందర్, దాసరి బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు యోగా శిక్షణ

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు నగరపంచాయతీ కాశిరెడ్డినగర్‌లోని కాశినాయన దేవస్థానంలో ఆర్ట్‌ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం యోగా శిక్షణ ఇస్తామని ఆర్ట్‌ఆఫ్ లివింగ్ ఉపాధ్యాయులు బీఎస్.నారాయణరెడ్డి తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనే వారు గతంలో ఆర్ట్‌ఆఫ్ లివింగ్ సభ్యత్వం తీసుకొని సుదర్శన క్రియ సాధన చేసి ఉండాలని కోరారు.

ఘనంగా సర్దారు గౌతు లచ్చన్న జయంతి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు నగరపంచాయతీలోని సర్దారు గౌతు లచ్చన జయంతిని బుధవారం ఉదయం గౌడ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు గౌడ సంఘం అధ్యక్షుడు డా.జె.వి.నారాయణ గౌతు లచ్చన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన అని కొనియాడారు. యువజన సంఘం అధ్యక్షుడు పాణ్యం రవికుమార్‌గౌడ్, కార్యదర్శి బాలరంగయ్య గౌడ్, గౌరవ సలహాదారుడు రంగనాయకులు, నాగయ్య, లక్ష్మయ్య, పెద్దస్వామి గౌడ్ పాల్గొన్నారు.

ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8008535779 8008535389
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచినవారు ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా ఈ నెంబరుకు ఫోన్ చేయండి 8008555132
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీ కు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

గిద్దలూరు

మీ ఇంట్లో శుభకార్యమా?
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ వంటి శుభసందర్భాలకు ఇప్పుడు తక్కువ ఖర్చుతో ఈనాడులో ప్రకటనలకు సంప్రదించండి. జి.ఎస్.టి. 5% అదనం
గిద్దలూరు: 9701112824
8008709789, 7674014267

తెరపై ఈనాడు

గిద్దలూరు పట్టణం: వెంకటేశ్వర- లై, నటరాజ్- జయ జానకి నాయక, కృష్ణ- నేనే రాజు నేనే మంత్రి, శ్రీనివాస- పిడా. కంభం: వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి, స్టార్ : లై , విక్టరీ : జయ జానకి నాయక, బేస్తవారపేట: కళ్యాణి - జయ జానకి నాయక, ఊర్వశి - నేనే రాజు నేనే మంత్రి

చలో విజయవాడ గోడపత్రాల విడుదల

మార్కెట్ కూడలి (గిద్దలూరు పట్టణం), న్యూస్‌టుడే : జీవో నెంబరు 279ని రద్దు చేయాలని కోరుతూ ఈనెల 22న పురపాలిక కార్మికులు చేపట్టిన చలో విజయవాడను జయప్రదం చేయాలని గిద్దలూరు డివిజన్ సిటు నాయకుడు టి.అవులయ్య కోరారు. బుధవారం ఉదయం గిద్దలూరు నగరపంచాయతీ కార్యాలయంలో చలో విజయవాడ గోడపత్రాల్ని ఆవిష్కరించారు. పురపాలిక కార్మికులకు 151 జీవో ప్రకారం వేతనాలు అమలు చేయాలని, సమాన పనికి సమానవేతనం అందజేయాలని అన్నారు. పురపాలిక కార్మిక సంఘం నాయకులు ఎం.మురళి, ఐ.చంటి, పి.నరసింహులు, కె.బాలయ్య, కార్మికులు పాల్గొన్నారు.


గోడపత్రాల్ని ఆవిష్కరిస్తున్న పురపాలిక కార్మిక సంఘం నాయకులు

కౌలు రుణ ప్రయోజనాలు పొందాలి

చింతలపల్లె (కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే : కౌలు రుణ అర్హత కార్డులు పొందిన రైతులు వాటి ప్రయోజనాలను పొంది వ్యవసాయాభివృద్ధికి పాటు పడాలని వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ సూచించారు. బుధవారం చింతలపల్లె, వర్ధనపల్లె గ్రామాల్లో 'పొలంపిలుస్తోంది' నిర్వహించారు.

శుభాకాంక్షలు


శ్రీ పి. అంజిరెడ్డి గారు
మేనేజరు, ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంక్ గిద్దలూరు శాఖ

71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్వయం సహాయ సంఘాలకు అత్యధికంగా రుణాలు మంజూరు చేసినందుకు ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన శ్రీ పి. అంజిరెడ్డి గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.


శివపురం మురళీకృష్ణ
గిద్దలూరు


పాలుగుళ్ళ సూర్యరంగారెడ్డి
కంచిపల్లి, గిద్దలూరు(మం)

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు


అవార్డు అందుకుంటున్న వెలుగు CC చెరుకుపల్లి గంగాధరరావు (నాగులవరం క్లస్టర్, అర్ధవీడు(మం))

71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వెలుగు Dept. PD మురళీ గారి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకున్న వెలుగు CC చెరుకుపల్లి గంగాధరావు గారికి శుభాభినందనలు.

కుటుంబసభ్యులు

అవార్డు గ్రహీతకు శుభాభినందనలు


ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న M.రామానాయక్ గారు, S.I కంభం

మా మిత్రులు, శ్రేయోభిలాషి అయిన కంభం S.I రామానాయక్ గారు 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రమంత్రి శ్రీ పి.నారాయణ గారి చేతులమీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న శుభసందర్భముగా వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు...


షేక్ మహబూబ్ బాషా
AMC డైరెక్టర్, కంభం

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు


అవార్డు అందుకుంటున్న వెలుగు APM దార జయరాజ్, అర్ధవీడు

71వ స్వాతంత్ర్య దినోత్సవం శుభ సందర్భంగా వెలుగు Dept. PD మురళీ గారి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకున్న వెలుగు APM దార జయరాజ్ గారికి హార్దిక శుభాకాంక్షలు.

కుటుంబసభ్యులు

శుభాకాంక్షలు


శ్రీ P.శివశంకర్ గారు
బ్రాంచి మేనేజర్, ఆంధ్రాబ్యాంక్ గిద్దలూరు శాఖ

బ్యాంక్ శాఖలో అమూల్యమైన సేవలందిస్తూ 2017 స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల శుభసందర్భంగా ఉత్తమ సేవ పురస్కారానికి ఎంపికైన శ్రీ P.శివశంకర్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు

FRIENDS ENTERPRISES
Old AndharaBank Building, Giddalur
Phone: 08405243111

కనీస వేతనం అందించాలి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గ్రామీణ తపాలా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలని మార్కాపురం డివిజన్ నాయకుడు అబ్దుల్ అజాద్ ఖాన్ కోరారు. ఆయన బుధవారం ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ పిలుపు మేరకు గిద్దలూరు మండల గ్రామీణ తపాలా ఉద్యోగులు నిర్వహించిన నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. స్థానిక తపాలా శాఖ కార్యాలయం నుంచి ర్యాలీగా తహసీల్దారు కార్యాలయం వద్దకు వెళ్లారు. వినతిపత్రాన్ని తహసీల్దారు జి.విజయలక్ష్మికి అందజేశారు. గిద్దలూరు మండల గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

53 మందికి వైద్య పరీక్షలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే : పరిసరాల శుభ్రతతో వ్యాధులు దరిచేరవని గలిజేరుగుళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు అక్తర్ రసూల్ అన్నారు. హనుమాయిపల్లిలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని సూచించారు. ఎబెట్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు. 53 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న ఇద్దరి నుంచి రక్త నమూనాలు సేకరించారు. వైద్య సిబ్బంది మధుబాబు, జె.శ్రీదేవి, పి.పద్మావతి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పరివర్తకం చోరీ

ముండ్లపాడు (గిద్దలూరు పట్టణం): ముండ్లపాడు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని నరవ బైనపల్లె పొలాల్లో పరివర్తకంలోని రాగి తీగను మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. బుధవారం ఉదయం పొలానికి వెళ్లిన రైతులు ఈ విషయాన్ని గుర్తించి విద్యుత్తుశాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలాన్ని పరిశీలించి గిద్దలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీ ప్రదేశాన్ని గిద్దలూరు ఎస్ఐ కె.మల్లికార్జున పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శుభాకాంక్షలు


శ్రీ పి.అంజిరెడ్డిగారు
మేనేజరు
ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, గిద్దలూరు శాఖ

71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు అత్యధికంగా రుణాలు మంజూరు చేసినందుకు ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన శ్రీ పి.అంజిరెడ్డి గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

కాటసాని చిన్నపురెడ్డి
APGB బ్యాంక్ ఇంజనీర్, గిద్దలూరు

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు


K. శ్యాంబాబు గారు,
అసిస్టెంట్ బి.సి వెల్ఫేర్ ఆఫీసర్, గిద్దలూరు

2017 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవా పురస్కారాన్ని మున్సిపల్ శాఖ మినిస్టర్ శ్రీ పి. నారాయణ గారి చేతుల మీదుగా అందుకున్న శుభసందర్భంగా వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఎస్. ప్రభాకర్ - H.W.O B.C Boys, గిద్దలూరు
ఎస్. మురళి - H.W.O B.C Boys, అనుమలవీడు, రాచర్ల మండలం
వై. సరళాదేవి - H.W.O B.C Girls, గిద్దలూరు
సిహెచ్. కృష్ణాన్ - H.W.O College Girls, గిద్దలూరు
ఎమ్. సోమలీభాయ్ - H.W.O B.C Girls, కొమరోలు
ఎమ్. సోమశేఖరు - H.W.O B.C Boys, కొమరోలు
భూమా సురేష్ - H.W.O B.C Boys, అల్లినగరం, కొమరోలుమండలం
బత్తుల ఏడుకొండలు - H.W.O Govt B.C Boys, బేస్తవారిపేట & గలిజేరుగుళ్ళ

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు


శ్రీ ఎం. నాగార్జున సాగర్ గారు, A.D.A., గిద్దలూరు

నిరంతరకృషీవలుడు వ్యవసాయశాఖలో అమూల్యమైన సేవలందిస్తూ 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న శ్రీ ఎం. నాగార్జున సాగర్ గారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఎస్. రామమోహనరెడ్డి, A.O., గిద్దలూరు
షేక్ మహబూబ్ బాషా, A.O., రాచర్ల
జక్కం మెర్సీ, A.O., కొమరోలు
ఎం. క్రిష్ణవేణి, A.O., బేస్తవారిపేట

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు

బ్యాంక్ శాఖలో అమూల్యమైన సేవలందిస్తూ 2017 స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల శుభసందర్భంగా ఉత్తమ సేవ పురస్కారానికి ఎంపికైన శ్రీ P.శివశంకర్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు


శ్రీ P. శివశంకర్ గారు
బ్రాంచిమేనేజర్, ఆంధ్రాబ్యాంక్ గిద్దలూరు శాఖ


ప్రొ॥ షేక్ షబ్బీర్
శ్రీ తిరుమల టింబర్‌డిపో & ఫర్నీచర్ వర్క్స్ స్టేట్ బ్యాంక్ ప్రక్కన గిద్దలూరు
9032950587


ప్రొ॥ బి.శ్రీనివాసులు
శ్రీ శ్రీనివాసా ఎలక్ట్రానిక్స్ & ఫర్నీచర్స్ గణేష్‌నగర్, గిద్దలూరు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

రైతుకే రాయితీ



అద్దంకిలోని ఓ ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న వ్యవసాయాధికారులు

❖ అమలులోకి బయోమెట్రిక్ విధానం ❖ వేలిముద్రలతో ఎరువుల విక్రయం

అద్దంకి, న్యూస్‌టుడే

కష్టాల కడలిలో అప్పులే మిగుల్చుకుంటున్న రైతుకు ఊరటనిచ్చేందుకు ప్రభుత్వం నూతన విధానాలను అమలులోకి తెస్తోంది. వ్యవసాయ రంగంలో పారదర్శకత పెంపొందిస్తూ అన్నదాతకే నేరుగా రాయితీలు అందేలా చేస్తోంది. ఈ నెల ఒకటో తేదీ నుంచి ఎరువుల దుకాణాల్లో ఈ పద్ధతి లాంఛనంగా ప్రారంభమైంది. అధికంగా ఎరువుల స్టాకును విక్రయించినట్లు చూపుతూ రాయితీలు అందుకుంటున్న కంపెనీల అక్రమాలను నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బయో మెట్రిక్ విధానం సత్ఫలితాలనిస్తోంది. గత ఏడాది పశ్చిమగోదావరి జిల్లాలో ఈ విధానాన్ని అమలు చేయగా ఆశించిన ఫలితాలు రావడంతో ఈ నెల ఒకటో తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల ఎరువుల దుకాణాల్లో దీనిని కొనసాగిస్తున్నారు. ప్రకాశం జిల్లాలో ప్రతియేటా రబీ, ఖరీఫ్ సీజన్లలో మొత్తం ఆరు లక్షల ఎకరాల విస్తీర్ణం సాగయ్యే విస్తీర్ణం అవకాశం ఉన్నట్లు వ్యవసాయాధికారుల దస్త్రాల్లో నమోదైంది. ఆయా పొలాల్లో రైతులు వివిధ పంటలు సాగు చేస్తున్నారు. సుమారు రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వీరికి అవసరమవుతున్నాయి. రైతు వినియోగించే ఎరువు బస్తా విలువ సగటున సుమారు రూ.1,500 అనుకుంటే, ఈ రెండున్నర లక్షల మెట్రిక్ టన్నులకు వారు వెచ్చించే మొత్తం విలువ సుమారు రూ.375 కోట్లుగా ఉంది. అందులో 40శాతం రాయితీ చొప్పున రూ.140 కోట్లు ప్రభుత్వమే భరిస్తుండగా, మిగిలిన రూ.235 కోట్లు రైతులు భరించాల్సి ఉంటుంది.



రైతు నుంచి వేలిముద్రలు సేకరిస్తున్న ఎరువుల వ్యాపారి

రాయితీ పక్కదారి పట్టకుండా..

వ్యవసాయశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సూక్ష్మ పోషకాలైన జింక్. జిప్సం, బోరాన్, మెగ్నీషియం సల్ఫేట్, ఫెర్రస్ సల్ఫేట్ వంద శాతం రాయితీతో అందిస్తోంది. స్థూల పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్‌లను గత కొన్ని సంవత్సరాలుగా రాయితీపై రైతులకు అందిస్తున్నారు. ఎరువుల దుకాణాల అధీకృత డీలర్లు ఎంత వరకు సరకు అవసర మవుతుదో అంత మొత్తాన్ని కంపెనీ యాజమాన్యం నేరుగా చెల్లించేది. ఆయా కంపెనీలు తాము తయారు చేసిన ఉత్పత్తుల పంపిణీ ఆధారంగా రాయతీ సొమ్మును ప్రభుత్వం నుంచి పొందారు. దీంతో వందల కోట్ల రూపాయలు పక్కదారి పట్టినట్లుగా అనేక కుంభకోణాలు వెలుగు చూశాయి. రైతులకు అందించే రాయితీ సొమ్ము పక్కదారి పట్టకుండా ఉండేందుకు ప్రభుత్వం బయో మెట్రిక్ విధానాన్ని అమలులోకి తెచ్చింది. ఇందులో భాగంగా 'ఈ పాస్' యంత్రాలను ఎరువుల దుకాణాలకు చేర్చారు. అవసరమైన రైతులు తమ ఆధార్ కార్డు ద్వారా వేలిముద్ర వేసి వాటిని పొందాల్సి ఉంటుంది. రాయితీ పోనూ మిగిలిన సొమ్ము మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఆయా ఎరువుల పరిమాణాన్ని బట్టి ఇలా వచ్చిన సంఖ్యను పరిగణలోకి తీసుకుని రాయితీ సొమ్ము నేరుగా కంపెనీ ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తుంది. దీంతో దుకాణదారులు ఎక్కువగా చూపకుండా, అక్రమాలకు తావివ్వకుండా అడ్డుకట్ట పడింది. విక్రయించిన నగదును అధీకృత డీలరు కంపెనీకి జమ చేస్తుండగా, రాయితీ సొమ్మును మాత్రం కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది.


RETAILER COPY
CASH/CREDIT RECEIPT
Agency Name : Anjaneya Traders. Addanki
Retailer ID Last 3 Digits: 818
TIN Number : 9247104882
Invoice No:272818218140043
Date: 07/08/2017 Time: 14:02:08

Buyer Name : Madala Murali Krishna

Aadhaar No : ********8885
Total Cultivated Land : 0.0000

Product-Plant	Qty(Unit)	Unit/Price	Amt
Amm Sulphate GSFC Baroda	1.00(50kg)	650	650.00

Total Amt (₹) : 650.00

Subsidy Amount Paid by Govt to Company(₹)
186.80

Thank you

ప్రభుత్వం చెల్లించే రాయితీ, రైతు చెల్లించే నగదు రశీదు

ఫోన్‌చేస్తే ఎరువులు ఇంటికి వచ్చేవి



– ఆనంగి పెదబ్రహ్మయ్య, రైతు, సుంకరవారిపాలెం

ఎరువులు అవసరమైన సమయంలో ఫోన్‌లో సమాచారం అందిస్తే ఆటోలో ఇంటికి చేరేవి. ఇపుడు ఎరువులు కావాలంటే రైతులు నేరుగా ఎరువులు దుకాణాలకు వచ్చి వేలి ముద్ర వేయాలి. దీనివలన సమయం వృథా అవుతోంది. పంట పూర్తిగా చేతికి వచ్చిన తరువాత దుకాణాల్లో అప్పులు తీర్చేవాళ్లం. ఇపుడు డబ్బులు లేకపోతే సరకు ఇవ్వటం కష్టం అంటున్నారు. దీని వలన రైతుల పరపతి తగ్గినట్లుగా భావించాల్సి వస్తోంది.

నిబంధనల్లో సడలింపు ఉంటుంది



– ఈ.మాలకొండారెడ్డి, ఏడీఏ, అద్దంకి

ఎరువులు కావాల్సిన రైతులు రాలేని పక్షంలో వారి ఆధార్ కార్డుతో సహాయకుడు, నమ్మకస్తుడైన ఆటో చోదకుడి ఆధార్ కార్డుతో ఎరువులిచ్చే అవకాశం ఉంది. దీన్ని రైతులు అర్థం చేసుకోవాలి. ఎరువులు అందించడంలో పారదర్శకత కోసం ఈ విధానం అమలు చేస్తోంది. దీన్ని అందరూ తెలుసుకుని అనుసరించాలి. పొరపాట్లకు తావులేకుండా ఎరువుల విక్రయం జరుగుతుంది. రాబోయే రోజుల్లో భూ ఆరోగ్య కార్డును వినియోగించి ఎంత అవసరమవుతాయో అన్ని ఎరువులు మాత్రమే ఇస్తారు. దీన్ని అందరూ గుర్తించాలి.

30తో గాయత్రీ విద్యాపథకం గడువు ముగింపు

ఒంగోలు సాంస్కృతిక విభాగం, న్యూస్‌టుడే: ప్రతిభగల బ్రాహ్మణ విద్యార్థులను ప్రోత్సహించే బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ వారి గాయత్రీ విద్యాపథకం గడువు ఆగస్టు 30వ తేదీతో ముగియనుందని కార్పొరేషన్ కన్వీనర్ కామరాజుగడ్డ కుసుమకుమారి బుధవారం తెలిపారు. భారతీ విద్యాపథకం గడువు సెప్టెంబరు 30వ తేదీతో ముగుస్తుందని పేర్కొన్నారు. వివరాలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం ఆవరణలోని కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. లేదా కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని చెప్పారు.

జిల్లాలో సరాసరి వర్షపాతం 6.1 మి.మీ.

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో సరాసరి వర్షపాతం 6.1 మి.మీ. నమోదైంది. బుధవారం వేడి వాతావరణం నెలకొంది. తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పి.సి.పల్లిలో 72 మిమీ, యర్రగొండపాలెం 38.2, దర్శి 35.2, వి.వి.పాలెం 35, పుల్లలచెరువు 25.4, ఉలవపాడు 25.2, కురిచేడు 22.6, త్రిపురాంతకం 18.8, దొనకొండ 16.8, కందుకూరు 14.2, సంతమాగులూరు 13.2, తర్లుపాడు 6.8, కనిగిరి 5.2, లింగసముద్రం 3.4, దోర్నాల 3.4, సి.ఎస్.పురం 3.2, మార్కాపురం 3.2, పెద్దారవీడు 1.2, బేస్తవారపేట 0.2 మిమీ వర్షపాతం నమోదైంది.

19న మాజీ సైనికులు, వితంతువులకు అవగాహన సదస్సు

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఈ నెల 19న గిద్దలూరు తాహసీల్దారు కార్యాలయం ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారిణి ఎం.రజినికుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సదస్సు నిర్వహిస్తారన్నారు. మాజీ సైనికుల సమస్యలపై ఫిర్యాదులు, దరఖాస్తులు, గుర్తింపు కార్డులు, ఉపాధికి దరఖాస్తులు తదితరాలపై ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తామని వివరించారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతాల్లోని మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజల ఇక్కట్లు పట్టని ప్రణాళికా విభాగం!

☛ మార్కాపురంలో రహదారి ఆక్రమణతో అవస్థలు

పీఎస్ కాలనీ (మార్కాపురం పట్టణం), న్యూస్‌టుడే: సుమారు 150 కుటుంబాల వారు తమ ఇళ్లకు, ఇతర అవసరాలకు వెళ్లే కీలకమైన రహదారి అది. మొదట్లో లారీలు తిరిగేంత వెడల్పుతో ఆ మార్గం ఉండేది. కొందరు ఆక్రమణదారుల పుణ్యమాని నేడు బాగా కుంచించుకుపోయి ఆటోలు కూడా తిరగలేని దుస్థితి నెలకొంది. మార్కాపురం 14వ వార్డు పరిధిలోని భగత్‌సింగ్ కాలనీ సమీపంలో 423-2 సర్వే నెంబర్‌లో పదేళ్ల క్రితం యాభై కుటుంబాల వారు నివాసాలు నిర్మించుకున్నారు. అప్పట్లో సుమారు 15 అడుగుల వెడల్పున రహదారికి స్థలం వదిలారు. కాలక్రమేణ ఆ రహదారిలో మొదట్లో నివాస గృహాలున్న వారు ముందుకు వచ్చి నిర్మాణాలు చేపట్టారు. కొద్ది నెలల క్రితం రహదారికి తూర్పువైపు భవన యజమాని మెట్లు నిర్మిస్తున్నారు. దీంతో దారి పూర్తిగా మూసుకుపోయే ప్రమాదం ఏర్పడింది. బాపూజీ కాలనీలో నివాసముండే సుమారు వంద ఎస్టీ కుటుంబాలకు ఇదే దారి. ప్రస్తుతం పట్టణంలో తలెత్తిన నీటి ఎద్దడి నేపథ్యంలో పురపాలక సంఘం వారు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఇక్కడ రహదారి మూసుకుపోవడంతో ట్యాంకర్లు లోపలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో సుమారు 150 కుటుంబాల వారు వందల మీటర్లు నడుచుకుంటూ వెళ్లి... ట్యాంకర్ల నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోంది. ఈ విషయమైన స్థానికులు ఇప్పటికే మున్సిపల్ అధికారులకు మూడు పర్యాయాలు ఫిర్యాదు చేశారు. అయినా పట్టణ ప్రణాళిక విభాగం వాళ్లు పట్టించుకోలేదు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని అవస్థలు తొలగించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



నిర్మాణాలతో కుంచించుకుపోయిన రహదారి



ఉట్ల మండపంపై భక్తులకు దర్శనమిస్తున్న లక్ష్మీచెన్నకేశవస్వామి

వైభవంగా ఉట్టి మహోత్సవం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: కృష్ణాష్టమిని పురస్కరించుకుని మార్కాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం వద్ద బుధవారం రాత్రి ఉట్టి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తరాలుగా వస్తున్న ఆచారాన్ని పాటిస్తూ ఆలయం ఎదురుగా ఉన్న ఉట్ల మండపం వద్ద చెన్నయ్య ఉత్సవమూర్తిని శ్రీకృష్ణునిగా అలంకరించారు. అర్చకులు నంద్యాల తిరుమలాచార్యులు, శ్రీపతి అప్పనాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా పట్టణానికి చెందిన యాదవ యువకులు ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ యక్కలి కాశీవిశ్వనాథం, ట్రస్ట్‌బోర్డు సభ్యులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా ఉట్టికొడుతున్న యువకులు



వీరాయపాలెం రోడ్డులోని వాగు పొంగి పరవళ్లు తొక్కుతున్న దృశ్యం



నిండుకుండలా వెలుగొండ తీగలేరు కాలువ

రేపు ఎంపీడీవోల సమావేశం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక పాత జడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 18న ఉదయం పది గంటలకు ఎంపీడీవోల సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో సాయికుమారి తెలిపారు. ఓడీఎఫ్, జడ్పీ ఆస్తుల పరిరక్షణ, ఈ- కార్యాలయం నిర్వహణ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలాల వారీగా ప్రగతి నివేదికలతో అధికారులు హాజరు కావాలని కోరారు.



ఆనందం వర్షించిన వేళ

- భారీ వర్షాలకు పొంగిన వాగులు
- తీగలేరు కాలువ పొంగి నిలిచిన రాకపోకలు
- వై.పాలెంలో 9.సెం.మీ వర్షపాతం నమోదు



పత్తిచేలో పారుతున్న వాననీరు

నెలల తరబడి వర్షం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతల కళ్లు ఆనందంతో చమరించాయి. వరుణుడి కటాక్షంతో ఆనంద బాష్పాలు తొణికిసలాడాయి. రాత్రికి రాత్రి కురిసిన భారీ వర్షంతో రైతుల మోములో కొత్త కళ వచ్చిచేరింది. మంగళవారం రాత్రి, బుధవారం తెల్లవారుజామున, సాయంత్రం వేళ యర్రగొండపాలెం మండలంలో భారీ వర్షాలు కురిశాయి. దీంతో వాగులు, వంకలు గలగల సవ్వడులతో పారాయి. కుంటలు నిండు కుండల్లా మారగా.. చెరువుల్లోకి నీళ్లు వచ్చి చేరుతున్నాయి. అటవీ ప్రాంతంలో ఎక్కువ వర్షం కురవడంతో వాగులు ఉప్పొంగాయి. కొలుకుల-వీరాయపాలెం మధ్యలోని ముష్టివాగు ఉధృతికి వెలుగొండ తీగలేరు కాలువ పూర్తిస్థాయిలో నిండి రోడ్డుపై భారీస్థాయిలో నీరు ప్రవహించింది. దీంతో బుధవారం ఉదయం చాలాసేపు రాకపోకలు నిలిచిపోయాయి. కొలుకుల, గుర్రపుశాలలో పంటలు నీట మునిగాయి. గడ్డమీదపల్లెకు ఇరువైపులా ఉన్న రాళ్లవాగు, పీతురు వాగులు ప్రవహించాయి. గండిచెరువుకు నీరుచేరుతోంది. చెక్‌డ్యాంలన్నీ నిండిపోయాయి. మండలంలో సరాసరి 9 సెం.మీ వర్షపాతం నమోదైంది. - న్యూస్‌టుడే, యర్రగొండపాలెం



వాగులో కొట్టుకుపోతున్న గొర్రెలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము, ప్రకాశంజిల్లా, ఒంగోలు

ఆర్.సి.నెం. స్పెషల్/జి1/2017 తేది: 16.08.2017

అడ్మిషన్ నోటిఫికేషన్

శ్రీయుత డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారి ఆదేశముల మేరకు 2017-18 విద్యా సంవత్సరమునకు గాను జనరల్ నర్సింగ్ అండ్ మిడ్ వైఫరీ కోర్సునకు, ప్రకాశంజిల్లా నందు ఉన్న వివిధ ప్రైవేటు స్కూల్ ఆఫ్ నర్సింగ్ ట్రైనింగ్ కళాశాలల యందు అడ్మిషన్‌ల కొరకు స్త్రీ మరియు పురుష అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు ఆన్‌లైన్ నందు సమర్పించుటకు మరియు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించుటకు ఆఖరు తేది. 01.09.2017 పూర్తి చేసిన దరఖాస్తులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము, ఒంగోలు నందు సమర్పించుటకు ఆఖరు తేది. 02.09.2017. దీనికి సంబంధించిన పూర్తి వివరములు, డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, విజయవాడ వారి అధికారిక వెబ్‌సైట్ http://dme.ap.nic.in నుండి పొందగలరు.

Sd/- Dr. J.Yasmin, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ప్రకాశంజిల్లా, ఒంగోలు

పెద్దనల్లగాల్వ విద్యార్థినులకు 6 రాష్ట్ర స్థాయి పతకాలు

పెద్దనల్లగాల్వ (కంభం), న్యూస్‌టుడే : రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ రిథమిక్స్ విభాగంలో కంభం మండలం పెద్దనల్లగాల్వకు చెందిన బొట్లా రంగజయ చౌదరి అండర్ 14 విభాగంలో రెండు బంగారు పతకాలు, ఒక వెండి, ఒక కాంస్య పతకం సొంతం చేసుకున్నారు. కాకినాడలో ఈనెల 12, 13న జరిగిన పోటీల్లో ఈ ప్రతిభ చూపారు. ఈమె కడప స్పోర్ట్సు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నారు. అదే గ్రామానికి చెందిన రంగ జయ సోదరి రంగ జాన్సీ ఈనెల 11, 12, 13 తేదీల్లో గచ్చిబౌలీలో జరిగిన సౌత్‌జోన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో 200 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం పొందారు. ఈ విద్యార్థిని సికింద్రాబాద్ స్పోర్ట్సు పాఠశాలలో పదోతరగతి చదువుతున్నారు. అదే గ్రామానికి చెందిన కాకర్ల హరిష్మా చౌదరి అండర్ 16 విభాగంలో రిథమిక్స్ జిమ్నాస్టిక్స్‌లో కాంస్య పతకం అందుకున్నారు. ఈ విద్యార్థిని కడప స్పోర్ట్సు పాఠశాలలో పదోతరగతి చదువుతున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు.



రంగజయ చౌదరి



రంగ జాన్సీ చౌదరి



హరిష్మా చౌదరి

రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

గుడ్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గుడ్లూరు విద్యార్థులు ఎంపికైనట్లు స్థానిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కమల్‌కుమార్, పీడీ జీవన్ తెలిపారు. ఇటీవల ఒంగోలులో అండర్- 14, 16, 18, 20 విభాగాల్లో బాలబాలికలకు ఎంపికలు నిర్వహించారు. అందులో గుడ్లూరుకు చెందిన 24 మంది ఎంపికయ్యారన్నారు. ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు ప్రొద్దుటూరులో నిర్వహించనున్న రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారన్నారు. వారి వివరాలిలా...

అండర్- 14 విభాగంలో... :డి.బాలచంద్రరావు(షార్ట్‌పుట్), ఎస్కే సుల్తాన్(లాంగ్‌జంప్, రన్నింగ్), పి.మహేష్(లాంగ్‌జంప్), డి.అచ్యుత(మిడిల్ రన్), కె.హారికజీవన్(షార్ట్‌పుట్), జె.జ్యోతి(లాంగ్‌జంప్).

అండర్- 16 విభాగంలో... : బి.నవీన్(100మీ. రన్నింగ్), డి.వంశి(1000మీ. రన్నింగ్), పి.రాకేష్(జావలిన్ త్రో), పి.శివరామ్(షార్ట్‌పుట్, హ్యామర్ త్రో), ఎన్.చరణ్(5కి.మీ. రన్), ఒ.నాని(3కి.మీ. రన్, 2కి.మీ. రన్), కె.పూజిత(1000, 3000 మీ రన్నింగ్), సీహెచ్ జ్యోతి(100మీ హర్డిల్స్, జావలిన్‌త్రో), ఎస్కే షర్మిల(హామర్ త్రో, షార్ట్‌పుట్), బి.ప్రేమకుమారి(200మీ రన్నింగ్), యు.రమ్య(జావలిన్‌త్రో, హర్డిల్స్).

అండర్- 18 విభాగంలో... : ఎన్.రాజేష్(400మీ పరుగు), ఏసేబు(100మీ, 200మీ పరుగు), ఎన్.పవన్‌కల్యాణ్(షార్ట్‌పుట్, డిస్కస్ త్రో), పి.మదన్(5000మీ పరుగు), కె.కాన్సుజీవన్(హ్యామర్ త్రో).

అండర్-20 విభాగంలో...: కె.వెంకటేశ్వర్లు(100, 400మీపరుగు), ఏఎస్ రాజు(హామర్‌త్రో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము, ఒంగోలు ప్రకాశం జిల్లా.


ఆర్.సి.నెం.స్పెషల్/E2/2017 **అడ్మిషన్ నోటిఫికేషన్** తేది: 17.08.2017

శ్రీయుత కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారి ఆదేశాల మేరకు 2017-18 విద్యా సంవత్సరమునకు గాను మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్ (స్త్రీ) ట్రైనింగ్ కోర్సుకు ప్రకాశం జిల్లా, ఒంగోలు నందు ఉన్న వివిధ ప్రైవేట్ మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్ (స్త్రీ) ట్రైనింగ్ కళాశాలలకు మహిళా అభ్యర్థుల నుండి అన్ లైన్ నందు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు ఆన్ లైను నందు సమర్పించుటకు ఆఖరు తేది.21-08-2017. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించుటకు మరియు పూర్తి చేసిన దరఖాస్తులు జిల్లావైద్యఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయము, ఒంగోలు నందు సమర్పించుటకు ఆఖరు తేది.04-09-2017. దీనికి సంబంధించిన పూర్తి వివరములను కమీషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, అమరావతి వారి అధికార వెబ్ సైట్ **http://cfw.ap.nic.in** నుండి పొందగలరు

Sd/- **Dr.J.Yasmin** జిల్లావైద్యఆరోగ్యశాఖాధికారి, ప్రకాశం జిల్లా, ఒంగోలు



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



డిజిటల్ చదువులు

- గ్రామీణ విద్యకు కొత్త కాంతులు !
- దాతల ఔదార్యంతో సాంకేతిక పాఠాలు
- కార్పొరేట్‌ను తలపిస్తున్న సర్కారు బడులు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే:

జాతిని నడిపే మేధావులు తరగతిలోని చివరి బెంచీల్లోనే ఉంటారన్న అబ్దుల్‌కలాం పలుకులు అద్వితీయం..ఆదర్శప్రాయం. మనిషిని మహోన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దేది కేవలం విద్యేనన్న సత్యాన్ని అవగతం చేసుకున్న దాతలు భావితరానికి కొత్త ఉత్సాహాన్ని సమకూరుస్తున్నారు. సాంకేతిక పాఠాల వైపు అడుగులు వేయిస్తున్నారు. డిజిటల్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈపూరుపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, జాండ్రపేట బీవీ అండ్ బీఎన్ ఉన్నత పాఠశాలలు సాంకేతిక విద్యకు వేదికగా మారాయి.



జాండ్రపేట స్కూల్లో పాఠ్యాంశాలను వీక్షిస్తున్న విద్యార్థులు



గ్రామీణ ప్రాంతాలలో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు బడికి దూరమై పనిబాట పడుతున్న పరిస్థితులను గుర్తించిన ప్రభుత్వం గ్రామీణ విద్యకు పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ బడుల్లో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను గుర్తించి ఆధునిక అడుగులకు అనుగుణంగా విద్యకు చేయూతనందించేందుకు దాతలు ముందుకొచ్చారు. కార్పొరేట్ తరహా బోధన పేద విద్యార్థులకు అందాలనే ఉద్దేశంతో డిజిటల్ తరగతులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో ఈపూరుపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు ప్రకాశం గ్లోబల్ ఎన్‌ఆర్‌ఐ ఫోరమ్ ఆధ్వర్యంలో ఇటీవల రూ.2లక్షలు వెచ్చించి డిజిటల్ క్లాసు రూము ఏర్పాటుచేయగా, జాండ్రపేట బీవీఅండ్ బీఎన్ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మూడేళ్ల కిందట సాంకేతిక విద్యను దరిచేర్చారు.



ఈపూరుపాలెం జడ్పీ బాలికోన్నత పాఠశాల



ఈపూరుపాలెం పాఠశాలలో డిజిటల్ పాఠాలు వింటున్న విద్యార్థినులు

అంతర్జాల బోధన.. పాఠం మదిలో పదిలం

అంతర్జాతీయ బోధనతో సాంకేతిక పాఠాన్ని విద్యార్థులు పదిలంగా గుర్తుంచుకుంటున్నారు. ముఖ్యంగా తరగతి గదిలో బుల్లితెరపై డిజిటల్ పాఠాలను ఆసక్తిగా నేర్చుకుంటూ విద్యార్థులు నూతన ఉత్తేజాన్ని నింపుకుంటున్నారు. మొన్నటి వరకు పుస్తకాలతో కుస్తీపట్టి బట్టీ విధానాన్ని అలవాటుపడిన వారు నేడు తెరపై వీక్షణతో పాఠ్యాంశాన్ని సులువుగా అర్థం చేసుకోగలుగుతున్నారు. వీక్షించే సమయంలో సందేహం వచ్చిన ప్రతి అంశానికి ఉపాధ్యాయులే నివృత్తి చేయడంతో ఎక్కువ కాలం పాఠ్యాంశాలను గుర్తుంచుకుంటారు. అంతేగాకుండా సీడీల ద్వారా ఉపాధ్యాయులు పాఠాలను నేర్పుతో బోధిస్తూ వారిలో లోతైన విజ్ఞానం కల్పిస్తున్నారు.

ఆసక్తిభరితం.. సాంకేతిక పాఠం..!

ప్రొజెక్టర్ ద్వారా స్క్రీన్‌పై నీతి కథలు, గణితం, సైన్సు, ఆంగ్లం, దేశ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, చరిత్రలు, జనరల్ అంశాలు వంటి వాటిని విద్యార్థులు ఆసక్తిభరితంగా వీక్షిస్తున్నారు. ముఖ్యంగా మామూలు బోధనకంటే బొమ్మల ద్వారా పాఠాన్ని వారికి వివరిస్తున్నారు. ప్రధానంగా పదో తరగతి విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠం వరంలా పనిచేస్తోంది. ప్రతి పాఠం ఆలోచనాత్మకంగా ఉండటంతో ప్రతి విద్యార్థి చక్కని ఫలితం పొందగలుగుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని గుర్తించిన తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు. డిజిటల్ పాఠాలను వీక్షిస్తూ వెనుకబడిన వారు కూడా చదువులో రాణిస్తూ ఆన్‌లైన్ అక్షరాలను అందిపుచ్చుకుంటున్నారు.



జాండ్రపేట బీవీ అండ్ బీఎన్ పాఠశాల

కొత్త విషయాలు తెలుసుకుంటున్నాం



డిజిటల్ తెర ద్వారా అంతర్జాలంలో వివిధ విషయాలను ఉపాధ్యాయులు చూపుతూ వివరిస్తుండటంతో విజ్ఞానాన్ని పొందుతున్నాం. అదేవిధంగా ఈ పాఠాల ద్వారా తెలియని విషయాలను కూడా తెలుసుకోగలుగుతున్నాం. బోధనా తీరు ఆసక్తిగా ఉండటంతో ప్రతిరోజు సద్వినియోగం చేసుకుంటున్నాం. ప్రపంచ నలుమూలల అంశాలపై కూడా అవగాహన పెంచుకుంటున్నాం.
– ప్రమీలా, లక్ష్మీలావణ్య, ఈపూరుపాలెం బాలికోన్నత పాఠశాల

చదువుతోపాటు సామాజిక అంశాలపై పట్టు



డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా అందుతున్న పాఠాలు బాగున్నాయి. గతంలో అంతర్జాలమంటేనే తెలిసేదికాదు. అయితే దాతల సహకారంతో అందజేసిన డిజిటల్ పాఠాలు మాకు ఉపకరిస్తున్నాయి. ప్రస్తుతం సాంకేతిక విద్యను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. అయితే మేము ముందుగానే ఈ పాఠాలపై అవగాహన కలిగి ఉండడం మాకు సంతోషంగా ఉంది. స్వాత్రంత్య సమరయోధులు, అమరావతి వంటి అంశాలపై పట్టు పెరిగింది.
- గోపీనాథ్, భరత్, బీవీఅండ్ బీఎన్, జాండ్రపేట ఉన్నత పాఠశాల

మంచి ఫలితాలు సాధించొచ్చు




డిజిటల్ పాఠాల ద్వారా సత్ఫలితాలను పొందుతున్నారు. ముఖ్యంగా దీంతో ప్రతి విద్యార్థి పోటీతత్వంతో చదువుతున్నారు. ముఖ్యంగా అనేక ప్రయోగాలతో కూడిన పాఠ్యాంశాలను తెరపై వీక్షణ రూపంలో విద్యార్థులు చూడటంతో పదిలంగా గుర్తించుకోగలుగుతున్నారు. నీతి కథలు, సామాజిక అంశాలు కూడా వివరించడంతో చదువుతోపాటు పోటీపరీక్షలకు కూడా ఇవి ఎంతగానే ఉపయోగపడుతున్నాయి. మా పాఠశాలలో ఏర్పాటుచేసిన ఈ డిజిటల్ తరగతులు విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉన్నాయి.
– ఎం.వెంకటేశ్వర్లు, ఈపూరుపాలెం బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం, పి.వెంకటేశ్వరరావు డిజిటల్ క్లాస్ ఇన్ ఛార్జి, జాండ్రపేట ఉన్నత పాఠశాల

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

అతివకు అండ

- వడ్డీ లేకుండా రుణాలు
- వాహనాల కొనుగోలుతో ఉపాధి
- త్వరలో బృందాలకు అందజేత



'మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసేలా ప్రభుత్వం ప్రోత్సాహాన్నిస్తోంది. ఇప్పటికే స్వయం ఉపాధికి రూ.లక్షల్లో రుణాలు అందిస్తోంది.. రవాణా వ్యవస్థలేని ప్రాంతాల్లో వాహనాల కొనుగోలుకి వడ్డీ లేకుండా రుణం అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలో అతివలకు వాహనాలు అందించేందుకు కృషి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, చీరాల అర్బన్

మహిళలు ఆర్థిక, స్థిరత్వం సాధించాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించిన తరుణంలో కేంద్ర ప్రభుత్వం వనితలకు ఓ సువర్ణ అవకాశాన్ని కల్పించబోతోంది. ఇప్పటివరకు స్వయం ఉపాధి కింద వస్తువుల తయారీ, దుకాణాలు పెట్టుకొని స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇక రవాణా రంగం ద్వారా మరింత ఆర్థిక పరిపుష్టి కల్పించనుంది. దీనికి ప్రభుత్వం వడ్డీ లేకుండా వాహనాల కొనుగోలుకి రుణం అందజేయనుంది. ఇలా వాహనం కొనుగోలు చేయాలనుకునే మహిళలకు ఆసక్తి ఉంటే డ్రైవింగ్‌లో శిక్షణ సైతం అందజేస్తారు. ఆసక్తి లేకుంటే పురుషులతో వాహనాలు నడిపించి . . నిర్వహణ మాత్రం మహిళా సంఘాలకే ఉండే విధంగా ప్రభుత్వ ప్రణాళికలు సిద్ధం చేసింది.

ఇదీ మహిళా శక్తి

- జిల్లాలో మహిళా సంఘాలు : 55 వేలు
- సంఘాలలో సభ్యుల సంఖ్య : 5.60 లక్షలు



సమావేశమైన మహిళా సమాఖ్య సభ్యులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో..

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు రవాణా రంగం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించేలా ఈ పథకాన్ని త్వరలో ప్రారంభించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలున్నాయి. వాహన కొనుగోలుకి ఇచ్చే రుణంలో కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం భరించనుంది. ఒక్కో వాహనానికి రూ. 8.5 లక్షల వరకూ వడ్డీ లేని రుణం సహాయంగా అందజేయనున్నారు.

రవాణా వ్యవస్థ లేని ప్రాంతాల్లో...

ఈ పథకంపై డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ మురళీని 'న్యూస్‌టుడే' ప్రశ్నించగా దీనికి సంబంధించిన విధి విధానాలు ఇంకా విడుదలకాలేదన్నారు. గతంలో రవాణా వ్యవస్థ లేని ప్రాంతాలను గుర్తించాలని చెప్పటంతో దోర్నాల మండలంలోని పాలుట్ల గ్రామాన్ని ఎంపిక చేశాం. అయితే ఆటోలు అక్కడ తిరగటం కష్టమని, జీపులు అవసరం అవుతాయని ఉన్నతాధికారులకు నివేదించాం.

ఓ బ్లాకుకు .. ఆరు వాహనాలు

వడ్డీ లేకుండా రుణాల మంజూరుకి మండల సమాఖ్యను బ్లాకుగా నిర్ణయించారు. ఈ బ్లాకుకు 6 వాహనాల వరకు అందజేసే అవకాశం ఉంది. అంటే జిల్లాలో 56 మండల సమాఖ్యలున్నాయి. ఈమేరకు సుమారు 300 వాహనాలు జిల్లాకు కేటాయించే అవకాశం ఉంది. అయితే రవాణా వ్యవస్థలేని ప్రాంతాలకు ఈ పథకం కింద ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

మహిళలకు ఎంతో ప్రయోజనకరం



ప్రభుత్వం రవాణా వ్యవస్థలేని ప్రాంతాల్లోని మహిళా సంఘాల సభ్యులకు వాహనాల కొనుగోలుకి వడ్డీలేకుండా రుణం ఇచ్చేందుకు ముందుకు రావటం శుభ పరిణామం. దీనివల్ల ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించటంతోపాటు మహిళల ఆర్థిక ఎదుగుదలకు దోహదపడుతోంది. – శనగపల్లి కుసుమకుమారి, స్వయం సహాయక సంఘాల సభ్యురాలు, పాపాయిపాలెం

పూర్తిస్థాయి శిక్షణ ఇస్తేనే ఫలితం



ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం చాలా మంచిది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ రవాణా సౌకర్యం లేని గ్రామాలు అనేకం ఉన్నాయి. ఆ ప్రాంతంలో ఉండే ప్రజలకు ఎంతో ఉపయోగకరం. ముందుగా మహిళలకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చిన తర్వాత వాహనాలు అందజేస్తే ఫలితం ఉంటుంది.
– పులి లక్ష్మి, స్వయం సహాయక సంఘ సభ్యురాలు, బచ్చులవారిపాలెం



గ్రానైట్ బండకు ఇనుప గొలుసు కట్టకుండా తరలింపు (కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ వద్ద)



మలుపులోనూ వేగంగా దూసుకుపోతున్న వాహనం

ఝుమ్మంది నాదం

యంత్రాంగం కునుకు ! రోడ్డుపై వెళ్లాలంటే వణుకు !!

ద్విచక్ర వాహనంపై గ్యాస్ బండ తీసుకెళ్లాలంటేనే బండకు, బండికి తాడుకట్టి మరీ జాగ్రత్తగా ముందుకెళతాం. అలాంటిది టన్నుల కొద్దీ బరువుండే గ్రానైట్ బండలు తీసుకెళ్లాలంటే ఎన్నో జాగ్రత్తలు తప్పనిసరి. అయితే తరలించేవారు ఇవేమీ పట్టించుకోవడం లేదు. పట్టపగలే నగరం నడిబొడ్డు నుంచి టిప్పర్లు, భారీ వాహనాలు దూసుకుపోతున్నాయి. చీమకుర్తి నుంచి ఒంగోలు శివారు ప్రాంతమంతా ఇరుకు రోడ్లే. ఈ రోడ్లపై పెద్దపెద్ద బండరాళ్లను ఎటువంటి రక్షణ చర్యలు లేకుండా, కనీసం ఇనుప గొలుసుతో కూడా కట్టకుండా రవాణా చేస్తున్నారు. ఇవి పక్కకు ఒరిగిపోయి ఎక్కడ పడిపోతాయోనని పాదచారులు, వాహనచోదకులు హడలిపోతున్నారు. తరచూ వాహనాల నుంచి బండరాళ్లు పడిపోతున్నా యంత్రాంగంలో మాత్రం స్పందన కరువైందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. –ఫొటోలు: వై.వి.సత్యనారాయణ



చీమకుర్తి రోడ్డులో ఎటువంటి రక్షణ ఏర్పాట్లు చేయకుండా బండరాళ్ళు తీసుకెళుతున్న దృశ్యం

విశ్వ ఖ్యాతి!

- బ్యాడ్మింటన్‌లో తిరుగులేని ప్రతిభ
- బధిరుల ఒలింపిక్స్‌కు ప్రాతినిధ్యం
- కరువైన ప్రభుత్వ ఆపన్నహస్తం

ఒలింపిక్స్‌లో పాల్గొనటం ప్రతి క్రీడాకారుడి జీవిత లక్ష్యం. దీని కోసం జీవితంలో ఎన్నో త్యాగాలకు సిద్ధపడతారు. ఈ విశ్వ క్రీడల్లో పాల్గొంటేనే తనువు పులకరిస్తుంది. సాధారణంగా నిర్వహించే ఒలింపిక్స్‌తో పాటు బధిరులకు నిర్వహించేవి డెఫిలింపిక్స్. గత నెల 30వరకూ టర్కీలోని సామ్‌సన్‌లో జరిగిన ఈ పోటీలలో చీరాలకు చెందిన నల్లూరి జయశ్రీ భారత్ తరుఫున పాల్గొని సత్తా చాటారు. ఈ పోటీలలో భారత్ బ్యాడ్మింటన్ జట్టు అయిదో స్థానంలో నిలిచింది.

– న్యూస్‌టుడే, చీరాల క్రీడావిభాగం



జయశ్రీ

మౌనంగానే ఎదగమని మొక్క నీకు చెబుతుంది .. అంటూ ఓ సినీ కవి హృద్యంగా ఆవిష్కరించారు. దీన్నే స్ఫూర్తిగా తీసుకున్న ఆ బాలిక అంచెలంచెలుగా ఎదిగింది. శారీరక లోపాలను అధిగమిస్తూ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది జయశ్రీ. ఇటీవల టర్కీలో జరిగిన డెఫిలింపిక్స్‌లో బ్యాడ్మింటన్‌లో మనదేశానికి గౌరవప్రదమైన స్థానం తీసుకురావడానికి తన వంతు కృషిచేశారామె. పుట్టుకతోనే వంద శాతం మూగ, చెవుడుతో జన్మించిన ఈ బాలికను చూసి మొదట తల్లిదండ్రులు కొంత ఆందోళనకు గురైనా ఆమెను బ్యాడ్మింటన్‌లో క్రీడాకారిణిగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నించారు. వారి తపనకు ఆమె తన కఠోర శ్రమ జోడించి ఈ క్రీడలో రాణించి ముందుకు దూసుకుపోయింది.

రాష్ట్రం నుంచి ఏకైక క్రీడాకారిణి...

జయశ్రీ అంచెలంచెలుగా ఎదిగారు. మొదట చీరాలలో .. తరువాత తణుకులోని గోపీచంద్ అకాడమీలో శిక్షణ పొందారు. ప్రతిభతో టర్కీలో జరిగే డెఫిలింపిక్స్‌లో పాల్గొనే భారత జట్టుకు ఎంపికయ్యారు. ఈ పోటీలలో పాల్గొన్న ఏకైన ఆంధ్రా క్రీడాకారిణి జయశ్రీనే కావటం విశేషం. ఇందులో టెన్నిస్‌లో మరో క్రీడాకారిణి జఫ్రీన్ పాల్గొన్నా .. ఆమె తెలంగాణాకు ప్రాతినిధ్యం వహించారు. భారత్‌జట్టుకు బ్యాడ్మింటన్‌లో 8మందిని ఎంపిక చేశారు. వారితోపాటు మరికొన్ని జట్లకు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో శాయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణనిచ్చారు. 45 రోజుల పాటు జరిగిన ఈ శిక్షణలో ఎన్నో మెలకువలతోపాటు ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టారు. తరువాత జులై 16న దిల్లీ నుంచి టర్కీకి భారత్ జట్టు పయనమయింది. అక్కడ క్రీడా గ్రామంలో వసతి కల్పించారు.

అదో అద్భుత ప్రపంచం

ప్రపంచంలో ఉన్న అన్ని దేశాల ప్రతినిధులు ఒకచోట చేరటమంటే అదో అద్భుతం. వారందరితో కలిసి కొన్ని రోజులు గడపటం ఎంతో తృప్తినిస్తుంది. ఒలింపిక్స్‌లో మాదిరిగానే అక్కడ కూడా అద్భుతమైన క్రీడా గ్రామాన్ని నిర్మించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేడియాలు ఏర్పాటుచేశారు. అందులో సకల వసతులతో కూడిన ఏర్పాట్లు చేశారు. ప్రతి దేశానికి సాధన చేయటానికి ఒక్కో షెడ్యూల్ ఇచ్చారు. దీనిప్రకారం క్రీడాగ్రామం నుంచి ప్రత్యేక బస్సుల్లో స్టేడియానికి వెళ్లి అక్కడ సాధన చేసేవారు. దీంతో మొత్తం క్రీడా ప్రపంచం అక్కడే కొలువుదీరినట్లయింది.

రష్యా, చైనా పోటీపోటీ

ఈ పోటీలలో రష్యా, చైనా క్రీడాకారులు పోటాపోటీ ప్రదర్శన చేశారు. వారికి ఉన్న వసతులు, శారీరక దృఢత్వం బాగా కలిసొచ్చిందని జయశ్రీ చెప్పారు. ఈ పోటీలలో మొదట టీం ఈవెంట్లలో పోటీలు జరిగాయి. ఇందులో భారత్ జట్టు అయిదో స్థానంలో నిలిచింది. తరువాత సింగిల్స్, డబుల్స్, మిక్సిడ్ డబుల్స్‌లో జయశ్రీ పాల్గొన్నారు. ఇందులో మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రీ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారామె.



పోటీల్లో పాల్గొన్న దృశ్యం



భారత జట్టు సభ్యులతో జయశ్రీ

కనీస గౌరవం ఏదీ ?

ఈ పోటీలలో పాల్గొన్న భారతజట్టు తిరిగి దిల్లీకి వచ్చిన సందర్భంగా వారికి స్వాగతం పలకటానికి కనీసం ఒక్కరు కూడా విమానాశ్రయానికి రాలేదు. దీంతో మనస్తాపానికి గురైన క్రీడాకారులు అక్కడే ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉండి నిరసన తెలిపారు. బధిరుల క్రీడల పట్ల ప్రభుత్వానికి, అధికారులకు ఉన్న నిర్లక్ష్యానికి ఈ సంఘటన ఓ నిదర్శనమని ఆమె తన ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రం నుంచి డెఫిలింపిక్స్‌లో పాల్గొన్న ఏకైన క్రీడాకారిణి అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం కానీ గుర్తింపు కానీ లభించలేదు.

భారత జెండా రెపరెపలాడించటమే లక్ష్యం

మొదటిసారి అంతర్జాతీయ పోటీలు కావడంతో పాటు బధిరులు కావడంతో ఇతర క్రీడాకారులతో సమన్వయం చేసుకోవడంలో కొంత ఇబ్బందులు ఎదురయ్యాయి. 2019లో జరిగే ప్రపంచ ఛాంపియన్ షిప్, తోపాటు 2021లో జరిగే డెఫిలింపిక్సులో పతకం సాధించటమే లక్ష్యంగా ఇప్పటినుంచే సాధన చేస్తున్నా. ప్రస్తుతం డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నా. నెల్లూరులో శాప్ ఆధ్వర్యంలో నడిచే అకాడమీకి ఎంపికయ్యా. అక్కడ శిక్షణ పొందుతా
– జయశ్రీ

హాయ్! బుజ్జీ!!



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం

– ఎమర్సన్




రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

పదసంపద!

- push = తోయు
- మకరం = మొసలి

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!



ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.

- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

కథ

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపి రాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.

నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎండ రివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

– గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!



టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

– జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి



భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

– అంజి, చౌడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?

1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం


చిలిపి ప్రశ్న



రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

– ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

– ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఏది భిన్నం?

a



b



c



ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

జవాబులు: **చిలిపి ప్రశ్న:** కలగన్నప్పుడు! **ఏది భిన్నం:** C **జతపరచండి:** 1.సి 2.డి 3.బి 4.ఎ **ఎవరు నేను:** Problem

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

అరుదైన జంపలేరు... చెరువులను నింపుకోలేరు

కొండ కోనల్లో సాగు చేయడమంటే కష్టంతో కూడుకున్న పని. పంటలన్నీ వర్షాధారమే. ఈ నీరే కాకుండా అర్ధవీడు మండల కొండ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న విశాలమైన నల్లమల కొండల్లోని వాననీటి వల్ల ఇక్కడ సాగునీటి వనరులు సమృద్ధిగానే ఉన్నాయి. ఈ వాననీరు పారే జంపలేరు పది గ్రామాల మీదుగా ప్రవహిస్తుంది. ఇది మూడేళ్లకోసారి వచ్చినా దీని అనుబంధ ఆరు నీటివనరుల నిర్వహణ సరిలేక చుక్క నీరు నిల్వడం లేదు. దీంతో భూగర్భజలం ఇంకనందున బోర్లున్నా అడుగంటాయి. దీంతో ఈ ప్రాంతాన్ని మూడేళ్లుగా కరవు వెంటాడుతోంది. సాగుకు, తాగడానికి చుక్కనీరు అందక మూగజీవాలు సైతం అలమటిస్తున్నాయి. పది వేల ఎకరాల భూములు బీళ్లయ్యాయి, మూడేళ్లకొకసారి ఉప్పొంగే జంపలేరు వరదనీటిని జలవనరుల్లో నిలువరించే నాథులే కరువయ్యారు.

- మూడేళ్లకోసారి కూడా నిర్వహణ పట్టని అధికారులు
- పూడికతీతకు నోచుకోని ఆరు చెరువులు
- 30 గ్రామాల్లో పదివేల ఎకరాలకు ప్రయోజనం

అర్ధవీడు, న్యూస్‌టుడే : జంపలేరు పరిధిలో నాలుగు చెరువులు, జంపలేరు ఆధారిత పెద్దవాగు పరిధిలో రెండు చెరువుల నిర్వహణ లోపం కొట్టిచ్చినట్టు కనిపిస్తోంది. కచ్చితంగా మూడేళ్లకోసారి నీరొస్తుందని తెలిసినా నీరు నిలిచేలా జలవనరులను సిద్ధం చేయలేకపోతున్నారు. దీంతో మండల రైతులు మాగాణి పంటలనే చూడలేకపోతున్నారు. ఈ ఆరు జలవనరుల గర్భం రెండు వేల ఎకరాలు. ప్రత్యక్ష ఆయకట్టు సుమారు 3 వేల ఎకరాలు. పరోక్షంగా ఆయకట్టు రెండు వేల ఎకరాలు. బోర్ల కింద మరో అయిదు వేల ఎకరాలు సాగవుతుంది. సుమారు 30 గ్రామాల రైతులు, కూలీలు కడుపు నింపుకోవడంతో పాటు వేల సంఖ్యలో పశువులు, జీవాలకు మేత అందుతుంది. ఈ చెరువుల్లో తూములు సరిగాలేవు. పూడికమట్టి తీయడం లేదు. వాగులు, కాలువలు మరమ్మతులకు గురయ్యాయి. అభివృద్ధికి నోచుకోకుండా పోయాయి. ఈ కారణంగానే జంపలేరు వరదనీరు సాగుకు, తాగడానికి దక్కకుండా పోతోంది.

ప్రతిపాదనలు పంపాం

–అంజిరెడ్డి, జేఈ, నీటిపారుదల శాఖ, అర్ధవీడు

అర్ధవీడు మండల పరిధిలోని చెరువుల అభివృద్ధికి సుమారు రూ. కోటతో ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నత అధికారులకు పంపాం. పూడికతీత పనులను గతంలో ఉన్న నిధులను మేర చేపట్టాం. తూములు, కాలువల మరమ్మతులకు నిధుల కొరత ఉంది. సకాలంలో నిధులు అందితే చెరువుల అభివృద్ధి పనులు చేపడతాం.

అలుగు పారితే అమృతమే...



నీటి నిల్వలేని మల్లయ్య చెరువు

బొల్లుపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న తిమ్మన్న చెరువు ఆయకట్టు 289 ఎకరాలు. జంపలేరు వరదనీటితో నిండితే రెండు అడుగుల మేర రెండు నెలల పాటు అలుగు పారుతుంది. అలుగునీటితోనే సుమారు 100 ఎకరాల మాగాణి సాగవుతుంది. చెరువులో నీరుంటే గ్రామంలోని 200 బోర్లకు నీరు అందుతుంది. దీంతో వెయ్యి ఎకరాల వరకు చుట్టు పక్కల పొలాలు సాగవుతాయి. చెరువు భూగర్భం పూడికతో నిండి నీటి నిల్వ తగ్గింది. పూడికతీత పనులు చేపడితే ప్రయోజనం ఉంటుంది.



పూడిక నిండిన తిమ్మన్న చెరువు

అయిదేళ్లుగా తూములు సరిలేక...

బొల్లుపల్లి సమీపంలోని నాయిని చెరువు ఆయకట్టు 400 ఎకరాలు. జంపలేరు ప్రవహిస్తే మొదటిగా నిండేది ఈ చెరువే. అయిదేళ్ల నుంచి చెరువు తూము సరిలేక నీరు వృథాగా దిగువకు పోతోంది. ఈ చెరువు నిండితే ఆయకట్టు కింద అయిదు గ్రామాల రైతులు, కూలీలు వరి సాగు చేస్తారు. చెరువులో నిండా నీరుంటే రెండు కార్లు పంటలు వేస్తారు.



తూము లీకేజీతో నాయిని చెరువులో తగ్గిన నీరు




కాకర్ల చెరువు గర్భంలో సాగు

చెరువు గర్భంలో సాగు కోసం నీటి వృథా

వర్షపునీటితో కుంటపాయ పెద్దవాగు ద్వారా కాకర్ల చెరువుకు నీరు చేరుతుంది. ఆయకట్టు 220 ఎకరాలు కంభం మండలం జంగంగుంట్ల పరిధిలో ఉంది. కాకర్ల రైతులు చెరువు గర్భంలో సాగు చేసుకుంటారు. చెరువుకు నీరు చేరినప్పుడు తూములను ఎత్తి చెరువులో నీరు లేకుండా చేస్తున్నారు. దీంతో చుట్టు పక్కల బోర్లు ఒట్టిపోతున్నాయి. పశువులకు తాగునీరు అందని పరిస్థితి ఉంది. పాలకులు, అధికారులు నేటికీ చెరువుకు నీరు నిల్వ చేయడంపై దృష్టి సారించలేదని ఆరోపణలు ఉన్నాయి.

2500 ఎకరాల బీడుకు జీవం

అర్ధవీడు తులారాం కతువ ద్వార జంపలేరు వరదనీటిని మళ్లించి చెన్నారాయుడు చెరువు నింపుతారు. ఈ చెరువు కింద 106 ఎకరాల ఆయకట్టు ఉంది. నాలుగు గ్రామాల రైతులు ఆధారపడి ఉన్నారు. అర్ధవీడు చుట్టూ ఉన్న 300 బోర్లకు చెరువులో నీరుంటే పుష్కలంగా నీరుపారుతుంది. తాగునీటి బోర్లు పనిచేస్తాయి. దీంతో 2500 ఎకరాలలో బీడు భూములు సాగవుతాయి. తులరాం కతువ ఎత్తు లేకపోవడంతో పాటు ప్రధాన కాలువ మరమ్మతులకు నోచుకోక చెరువుకు నీరు పూర్తిగా చేరడం లేదు. దీంతో ఒట్టి పోయింది.



చెన్నారాయుడు చెరువు గుంతల్లో ఉన్న కొద్దిపాటి నీరు

లోయ గ్రామాల సంజీవని

ఈర్లకట్ట చెరువు...: గన్నేపల్లి సమీప ఈర్లకట్ట చెరువు ఆయకట్టు 1200 ఎకరాలు. లోయలోని 5 గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందుతుంది. చుట్టు పక్కల ఆరు గ్రామాల్లోని వ్యవసాయ బోర్లకు భూగర్భజలాలు పెరుగుతాయి. దీంతో మరో రెండు వేల ఎకరాల్లో బీడు భూములకు నీరుపారుతుంది. వెలగలపాయ అటవీ ప్రాంతంలోని పెద్దవాగునీటితో ఏటా చెరువు నిండుతుంది. చెరువు భూగర్భంలో పూడికమట్టి తొలగించక పోవడంతో నీటినిల్వ తగ్గింది. చెరువుపై ఆధారపడిన గ్రామాల్లో తాగునీటి కరువు ఏర్పడింది. వందల సంఖ్యలో బోర్లు ఒట్టిపోయాయి. పొలాలు బీళ్లుగా మారాయి.



అరకొరగా పూడిక తీసిన ఈర్లకట్ట చెరువు

కలెక్టర్ గారూ... కాస్త చూడరూ...!

(మొదటిపేజీ తరువాయి)

రూ. 50 వేల వరకు ధర నిర్ణయించారు. ఇటీవల అవినీతి నిరోధక శాఖ (అనిశా) దాడుల్లో అధికారి చిక్కినా పరిస్థితి మారలేదు. ఇవి కేవలం నగర పాలక సంస్థలో పరిపాలన లోపాల్లో మచ్చుకి కొన్ని మాత్రమే. ఇంకా తరచి చూస్తే ప్రతి పనిలోనూ డొల్లతనమే కనిపిస్తోంది. గడచిన మూడేళ్లలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి సాధించామని చెప్పుకుంటున్నా అడుగడుగునా అవినీతి వ్యవహారాలతో పాలన పట్టాలు తప్పింది.

పనులపై పర్యవేక్షణ లేదు...!

నగరపాలక సంస్థలో గడచిన రెండేళ్లలో రూ. 150 కోట్ల విలువైన పనులు జరిగాయి. సీసీ రహదారులు, డ్రెయిన్లు, పార్కుల అభివృద్ధి పేరిట ఈ నిధుల మంచినీళ్లలా ఖర్చు చేశారు. ప్రతి పని కేటాయింపులోనూ సిఫార్సులకే పెద్దపీట వేశారు. నిబంధనలకు అనుగుణంగా చేస్తున్నామంటూనే టెండర్ల నిబంధనల్లో లొసుగులను ఎంచుకున్నారు. తద్వారా గాంధీ పార్కు అభివృద్ధి, కాలనీల్లో సిమెంటు రహదారుల నిర్మాణాలు ఇష్టారాజ్యంగా జరిగాయి. అధికారులు కేవలం బిల్లులు ఆమోదించి, ఇచ్చినది తీసుకునేందుకే పరిమితమయ్యారు. ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారుల రూపంలో చోటా నాయకులు పనులపై శ్రద్ధ లేకుండా చేశారు. ఏడాది కిందట జరిగిన పనుల్లో లోపాలు ఇప్పుడు బయటపడుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా రూ. కోట్లాదిగా సాగిన వ్యయం సరైన ఫలితాలను ఇవ్వడం లేదు.

సమీక్షలే లేవు...!

పాలకవర్గం ఉంటే ప్రతి మూడునెలలకు ఓసారి, అవసరమైతే అత్యవసరంగా కూడా సమావేశాలు నిర్వహిస్తారు. పరిపాలన వ్యవహారాలు, పనుల్లో ప్రగతి, అవినీతి అంశాలను చర్చిస్తారు. ఒక సక్రమ మార్గంలో పెట్టేందుకు ప్రయత్నిస్తారు. కానీ ఒంగోలు నగరానికి పెద్దదిక్కు కలెక్టరే కావడంతో ఆయనకు అదనపు బాధ్యత భారంగా ఉంది. కలెక్టరుగా వినయ్‌చంద్ బాధ్యతలు చేపట్టి నాలుగు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు 'స్మార్ట్ సిటీ', అమృత్ పథకాలపై తప్ప మొత్తం పరిస్థితులపై సమీక్ష చేయలేదు. కనీసం నగరపాలక సంస్థ కార్యాలయంలో పర్యవేక్షణ చేయలేదు. ఆయనకు ముందు ఉన్న కలెక్టరు సుజాతశర్మ కూడా 21 నెలల కాలంలో కేవలం ఒక్కసారి మాత్రమే అధికారికంగా సమీక్ష చేశారు. ఇలా ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో అభివృద్ధి ఫలాలు ప్రజలకు బదులు అక్రమార్కుల జేబుల్లోకి చేరే ప్రమాదముంది. స్థానిక శాసనసభ్యుడు, తెదేపా జిల్లా అధ్యక్షుడు దామచర్ల జనార్దన్ కూడా కార్పొరేషన్ వ్యవహారాలపై లోతుగా పరిశీలించాల్సి ఉంది. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉన్న కొన్ని లోటుపాట్లను సరిదిద్దే చర్యలు తీసుకోవాలి.

రెండుసార్లు సమీక్ష నిర్వహించాం: కలెక్టర్

ఒంగోలు నగరపాలికపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించనప్పటికీ, ఆకర్షణీయ నగరం, అమృత్ పథకం అమలు ప్రణాళికల అమలుపై రెండుసార్లు సమీక్ష నిర్వహించాం. పనులు, టెండర్లు, భవన నిర్మాణ అనుమతుల తీరుపై దృష్టి పెట్టాల్సి ఉంది. పరిపాలనాపరమైన విషయాల్లో ఏవైనా అవసరాలుంటే వెంటనే మాట్లాడుతున్నాం. కీలక విషయాలపై అధికారులతో తరచూ మాట్లాడుతూ పర్యవేక్షిస్తున్నాం. తిరుపతిస్థాయిలో ఒంగోలును కూడా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉన్నాయి, దశల వారీగా అమలు చేస్తాం.

దారి తప్పుతున్న సిబ్బంది...!

ఒంగోలులోని కూరగాయల విపణిపై అధికారికంగా ఒక నాయకుడికి ఏడాదిపాటు హక్కులు కట్టబెట్టారు. అసలు అక్కడ ఎంత వసూలు చేస్తున్నారు? దుకాణదారులపై దౌర్జన్యం ఎలా జరుగుతోంది? అక్రమ వసూళ్లు ఏ విధంగా ఉన్నాయి? అనే విషయాలను అసలు అధికారులు పట్టించుకోలేదు. ఫలితంగా ప్రతి దుకాణదారుడు రోజుకు రూ. 20, 30 ఇచ్చుకోవాల్సిన పరిస్థితి. ఇచ్చిన నగదుకి రశీదులు ఉండవు. నెలకు ఇంత అంటూ కచ్చితమైన ఆదేశాలు లేవు. రోజూ సంబంధిత నాయకుడి సిబ్బంది ఇద్దరు వస్తూ దుకాణదారుల వద్ద వసూళ్లు చేస్తుంటారు. ఆదివారం ఈ వసూళ్లు రెట్టింపులో జరుగుతున్నాయి. ప్రతిరోజు నగరపాలకసంస్థలో హోదా లేని నాయకులు, రింగ్‌మాస్టర్లుగా పేరొందిన పెద్దలు కార్యాలయంలో చక్రం తిప్పుతున్నారు.

కార్పొరేషన్‌లోని పనులు, పద్దులు, పన్నులు, పర్యవేక్షణ, ఇంజనీరింగ్ ఇలా ప్రతి విభాగంలోని సిబ్బంది దారి తప్పారు. సరైన అజమాయిషీ లేకపోవడంతో పలువురు సిబ్బంది నాయకుల వద్ద చేరుతూ పంచాయతీలు నడుపుతున్నారు. అధికారికంగా హోదా చిన్నదైనా, పెత్తనం చలాయిస్తున్నారు. కీలకమైన ప్రజారోగ్యం, ఇంజనీరింగ్, పనుల విభాగాల్లో ఈ తంతు సాగుతోంది. అందుకే వీటిలో అవినీతి పెచ్చరిల్లుతోంది. ఆన్‌లైన్‌లోను, పురసేవ యాప్‌లోను వస్తున్న ఫిర్యాదులను కూడా పరిష్కరిస్తున్నట్లు కేవలం రికార్డుల్లో చూపుతూ ఉన్నతాధికారుల మన్ననలు పొందుతున్నారు.

బిగుస్తున్న ఉచ్చు!

(మొదటిపేజీ తరువాయి)

నియమించినట్లు సమాచారం. ఈ బృందం విచారణ తీరును జిల్లా సంయుక్త కలెక్టరు నిత్యం పర్యవేక్షిస్తారు.

విచారణకు హాజరు కాకుంటే...!

గ్రామంలోని పేదలు అనుభవిస్తున్న భూములను స్థానిక ప్రజాప్రతినిధి, గుంటూరు జిల్లాకు చెందిన ఓ న్యాయవాది, ఓ రెవెన్యూ అధికారి కలిసి అక్రమంగా పరులకు కట్టబెట్టారన్న అభియోగాలున్నాయి. దీనిపై పేదలందరూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపైనే ఓ తహసీల్దారు విచారణ జరిపారు. కానీ ఈ నివేదికలో లోపాలు ఉండడంతో ఈ వ్యవహారంపై ఆర్డీవో శ్రీనివాసరావు నేరుగా విచారిస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి, సర్పంచి, న్యాయవాదిలను ఈ నెల 10న విచారణకు హాజరు కావాలని కోరినా రాలేదు. దీంతో మరోసారి రావాలని నోటీసులు జారీ చేశారు. మళ్లీ రాకుంటే పేదలు చెప్పినదే తుది ఆధారంగా పరిగణనలోకి తీసుకుంటారు. ఇలా ప్రభుత్వ భూములను ఎకరా రూ. లక్షకు అమ్మిన వైనంతో పాటు, పేదల భూములను మరొకరి పేరిట రాసిన అక్రమాన్ని నిగ్గు తేల్చేందుకు కమిటీ సిద్ధమవుతోంది. ఈ విషయమై జేసీ నాగలక్ష్మిని వివరణ కోరగా, కనపర్తి ప్రభుత్వ భూముల అక్రమాలపై సమగ్ర విచారణ జరుగుతున్నట్లు చెప్పారు. తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా అన్ని రకాల నివేదికలు, క్షేత్రస్థాయి పరిస్థితులు పరిశీలించి వాస్తవాలు గుర్తిస్తామని పేర్కొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9 సెప్టెంబరు*

★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12 సెప్టెంబరు*

★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15 సెప్టెంబరు*

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు



టీఎస్‌పీఎస్సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857

వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతన శ్రేణి: రూ.16,400 - 49,870

అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.

★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్థీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.

★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90

★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేదీ: *12 సెప్టెంబరు*

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.

★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ. 31460 - 84970

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65

★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.(మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఉద్యోగాలు Jobs

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.

★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: *15 సెప్టెంబరు*

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.

★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రిబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6

★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిస్ట్

★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2

★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950

★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.

★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.

పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.

పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: *15 సెప్టెంబరు*

వెబ్‌సైట్: www.tspsc.gov.in

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.

✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.

✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.

✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.

✪ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఛైర్ - 1.

✪ జువాలజీ - 1.

✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.

✪ మ్యాథమెటిక్స్ - 1.

✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.

✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేదీ: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.anu.ac.in**

బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)

✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).

✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000

చివరి తేదీ: *29 ఆగస్టు*

✪ వెబ్‌సైట్: **www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) -1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: **www.iimv.ac.in**

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):




37. I. ✔ II. ✔
Both I and II follows.

38. I. ✔ II. ✕
Only I follows.

39. I. ✕ II. ✕
Neither I nor II follows.

40.



I. ✕ II. ✔
Only II follows.

41. 8 × 20 men = 8 × 32 women
⇒ 5 men = 8 women
5 men + 8 women = 16 women
$M_1D_1 = M_2 D_2$
⇒ 8 × 32 = 16 × D_2
$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square
$= \sqrt{1024} = 32$ cm.
∴ Length of rectangle
= 2 × 32 = 64 cm.
Breadth of rectangle = 32 – 12 = 20 cm.
∴ Required ratio = 64 : 20 = 16 : 5

43. x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220
⇒ 5x + 20 = 220 ⇒ x = 40
Second lowest number of different set
= 2 × 40 – 37 = 43
∴ Required sum
= 42 + 43 + 44 + 45 + 46 = 220

44. Bus fare = Rs. 420
Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630
∴ Required total fare
= Rs. (2 × 420 + 4 × 630) = Rs. (840 + 2520)
= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph
Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph
∴ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph
∴ Average speed of car and jeep together
$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings
$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen
= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday
= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160
= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006
$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference
= (14.5 – 6.6) × 1000 = Rs. 7900

54. Total monthly rent at Virar over the years
= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) × 1000
= Rs. 21900
∴ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. **I.** $5x^2 - 18x + 9 = 0$
$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$
⇒ 5x(x – 3) – 3 (x – 3) = 0
⇒ (x – 3) (5x – 3) = 0
∴ x = 3 or $\frac{3}{5}$
II. $20y^2 - 13y + 2 = 0$
$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$
⇒ 4y (5y – 2) – 1 (5y – 2) = 0
⇒ (4y – 1) (5y – 2) = 0
∴ y = $\frac{1}{4}$ or $\frac{2}{5}$
Clearly, x > y

57. **I.** $x^3 = 878 + 453 = 1331$
$\therefore x = \sqrt[3]{1331} = 11$
II. $y^2 = 82 + 39 = 121$
$\therefore y = \sqrt{121} = \pm 11$
∴ x ≥ y

58. **I.** $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$
⇒ 3 + 4 = x ⇒ x = 7
II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$
$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$
∴ x = y

59. **I.** 9x – 4x = 54.55 + 15.45
⇒ 5x = 70 ⇒ x = 14
II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$
⇒ y + 155 = 169
⇒ y = 169 – 155 = 14
∴ x = y

60. **I.** $x^2 + 11x + 30 = 0$
$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$
⇒ x (x + 6) + 5 (x + 6) = 0
⇒ (x + 5) (x + 6) = 0
∴ x = – 5 or – 6
II. $y^2 + 7y + 12 = 0$
$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$
⇒ y(y + 4) + 3 (y + 4) = 0
⇒ (y + 3) (y + 4) = 0
∴ y = – 3 or – 4
Clearly, x < y

61. The pattern of the number series is :
7 × 2 + 6 = 20; 20 × 2 + 6 = 46
46 × 2 + 6 = 98
98 × 2 + 6 = 202
202 × 2 + 6 = 404 + 6 = 410

Send your feedback to
pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :
$210 - 1^3 = 209$
$209 + 2^2 = 213$
$213 - 3^3 = 186$
$186 + 4^2 = 202$
$202 - 5^3 = 202 - 125 = 77$

63. (5) The pattern of the number series is :
27 + 11 = 38
38 + 33 = 71
71 + 55 = 126
126 + 77 = 203
203 + 99 = 302

64. (3) The pattern of the number series is :
435 – 9 × 9 = 354
354 – 9 × 8 = 282
282 – 9 × 7 = 219
219 – 9 × 6 = 165
165 – 9 × 5 = 120

65. (3) The pattern of the number series is :
$4 + 14^2 = 4 + 196 = 200$
$200 + 13^2 = 200 + 169 = 369$
$369 + 12^2 = 369 + 144 = 513$
$513 + 11^2 = 513 + 121 = 634$
$634 + 10^2 = 634 + 100 = 734$

Calculations (66 – 70):
∴ 25% = 75
∴ 100% $= \frac{75}{25} \times 100 = 300$
∴ Total females = 300
Computer Science ⇒ $\frac{300 \times 35}{100} = 105$
Civil Engineering ⇒ $\frac{300 \times 5}{100} = 15$
Electrical Engineering ⇒ $\frac{300 \times 20}{100} = 60$
Mechanical Engineering ⇒ $\frac{300 \times 15}{100} = 45$
Bio-technology = 75
Total males = 700 – 300 = 400
Computer Science ⇒ $\frac{400 \times 30}{100} = 120$
Civil Engineering ⇒ $\frac{400 \times 15}{100} = 60$
Electrical Engineering ⇒ $\frac{400 \times 18}{100} = 72$
Mechanical Engineering ⇒ $\frac{400 \times 12}{100} = 48$
Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$
$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference
= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :
Total students = 105 + 15 + 120 + 60 = 300
Male students = 180
∴ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average
$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019
∴ Required answer = 1020

72. ? $= \frac{150 \times 150}{100} + 150$
= 225 + 150 = 375

73. ? $= \frac{300 \times 750}{1000} - 1400$
= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38
∴ Required answer = 40

75. ? $= \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$
∴ Required answer = 110

76. C.P. of wrist watch
$= \frac{100}{100 - \text{loss}\%} \times$ S.P.
= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200
∴ Required S.P. of wrist watch =
Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$
= Rs. 4000

77. Fifth number
= 5 × 56 – 4 × 54 = 280 – 216 = 64

78. Let the number be x.
$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$
⇒ x + 245 = 325
⇒ x = 325 – 245 = 80

79. x + 4x + 5x + 60 = 360''
⇒ 10 x = 300° ⇒ x = 30
∴ Required difference = 5x – x
= 4x = 4 × 30 = 120''

80. On dividing 1740 by 88,
the remainder = 68
∴ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

ఉద్యోగాలు

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) కింది పోస్టులను భర్తీ చేయనుంది.
- ఖాళీలు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూక్లియర్) - 1.
- జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డీ) - 1.
- డిప్యూటీ జనరల్ మేనేజర్ (కంపెనీ సెక్రటరీ) - 1.
- పర్చేజ్ మేనేజర్ - 3.
- ఈసీఐఎల్ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది. వీటిని బధిరులకు కేటాయించారు.
- సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ - 1
- అకౌంట్స్ ఆఫీసర్ - 2.
- పర్సనల్ ఆఫీసర్ - 2.
- ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- చివరి తేదీ: 31 ఆగస్టు

వెబ్‌సైట్: careers.ecil.co.in

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

వసతి గృహాలకు ఐరిస్ యంత్రాలు



ఐరిస్ అమర్చిన బయోమెట్రిక్ యంత్రాలను పరిశీలిస్తున్న లక్ష్మీదుర్గ

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: బీసీ వసతి గృహాల్లో ఆన్‌లైన్ హాజరు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి సీహెచ్ లక్ష్మీదుర్గ చెప్పారు. స్థానిక బీసీ స్టడీ సర్కిల్‌లో బీసీ వసతిగృహ సంక్షేమ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ హాజరు శాతంలో ప్రకాశం అయిదో స్థానంలో ఉందన్నారు. 76 ప్రీ మెట్రిక్, 24 కళాశాలల వసతి గృహాలకు ప్రభుత్వం 120 యంత్రాలను మంజూరు చేసిందన్నారు. బీసీ వసతి గృహాల్లో 9,889 మంది విద్యార్థులకు ప్రస్తుతం 3,500 మందివే విద్యావన్ వెబ్ సైట్‌లో ఆన్‌లైన్ హాజరు నమోదువుతుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కార్వే సంస్థ సాంకేతిక సహకారంతో బయోమెట్రిక్ యంత్రాలు సమర్థంగా నడుస్తుంటే వసతి గృహాలకు పంపిణీ చేసిన యంత్రాలు ఎందుకు పనిచేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో పర్యవేక్షకులు రామారావు, రమేష్, వసతి గృహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు**: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: జగన్మోహిని** (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి'**: ఘుమ ఘుమలు **'చెనా బీట్‌రూట్ మసాలా'**, మీచేతి వంట **'పాలక్‌పకోడీ కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ'**, జస్ట్ ఎ మినిట్ **'క్యాబేజ్ శాండ్‌విచ్'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2**(రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా**: (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్** (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: **జబర్దస్త్ జల్సాటైం**...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 ఆనందోబ్రహ్మ రిపీట్

01:15 డీజే రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 పోవే..పోరా

09:00 పటాస్

09:30 మైకేల్ మదన్ కామరాజు

09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్

10:00 ఆనందోబ్రహ్మ

10:15 డీజే

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)

★ **డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)**

★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)

★ **గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)**

★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా. 09:00)

★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా.7:00)

★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30).

★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **దొంగల దోపిడి** (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: **అమ్మో బొమ్మ** (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), **మధ్యాహ్నం**: 1-00: మాట్నీ: **వంశానికొక్కడు** (బాలకృష్ణ, ఆమని), **సాయంత్రం**: 4-00: ఈవినింగ్ షో: **దేవా ది గ్రేట్** (సత్యరాజ్, భానుప్రియ), **రాత్రి**: 7-00: ఫస్ట్ షో: **పంతాలు – పట్టింపులు** (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ **కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి**...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – చల్ల ఉండలు & స్వీట్ పనియారం, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – మంగుళూర్ బన్స్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ** – పాలక్ రాజ్మా కర్రీ, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్)** - గోవన్ కోకోనట్ కేక్, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – పాలకాయలు, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - పొట్లకాయ వడ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ఆచారి రోస్టెడ్ చికెన్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్)** – ఆహతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - శెనగల బిళ్ళల కర్రీ, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – తెరియాకి చికెన్, **మ.2.30: చోటా షెఫ్** – ఎగ్ పకోడి, **సా.5.15: స్నాక్స్** – టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **కడుపులో సునామీ... సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం**, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **కడుపులో సునామీ...** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

భక్తి TV — **ఉదయం:** 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

maa — **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా: ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

GEMINI — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

ఈటీవీ అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. పత్తిలో పైపాటు ఎరువుల యాజమాన్యం
2. మొక్కజొన్నలో చీడపీడల నివారణ
3. పశువుల రవాణాలో జాగ్రత్తలు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. తోటపల్లి ఆయకట్టు రైతుల ఆందోళన బాట కాల్వల దీనావస్థపై నిరసనగళం
2. ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు విశాఖలో ప్రోత్సాహిస్తున్న పశుసంవర్ధకశాఖ

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పాడి పశువులకు కాల్షియం ప్రాధాన్యం




పాల జ్వరంతో నీరసించిన ఆవు

పాడి పశువులకు అవసరమయ్యే స్థూల ధాతువులలో కాల్షియం ముఖ్యమైనది. పశువు శరీరంలో ఉండే కాల్షియంలో 99 శాతం ఎముకలు, దంతాల నిర్మాణంలో ఉంటుంది. పశువుల శరీరంలో కాల్షియం తగ్గితే నీరసించిపోవడం, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని పొదిలి పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె.బేబిరాణి తెలిపారు.

కాల్షియం పశువు పాల ఉత్పత్తికి, కండరాల సంకోచ, వ్యాకోచాలకు, ఎంజైములు, హార్మోన్లు సక్రమంగా పనిచేయడంలోను, నరాలను ఉత్తేజపరచడంలోను, దెబ్బల నుండి స్రవించే రక్తం గడ్డకట్టడంలోను సహకరిస్తుంది. సాధారణంగా పాడి పశువులకు రోజుకు సుమారు 120 -150 గ్రా. కాల్షియం అందించాల్సి ఉంటుంది.

పచ్చిక బయళ్లలో మేసే, వరిగడ్డి తినే పశువులకు సరిపడా కాల్షియం అందదు. కాయ జాతి పశుగ్రాసాలైన పిల్లిపెసర, అలసంద, జనుము, లూసర్న్ వంటి గ్రాసాలను కనీసం 5-10 కిలోలు మేపినప్పుడు కాల్షియంతోపాటు ఇతర ధాతువులు కూడా అందుతాయి. పశువుల ఆహారంలో కాల్షియం, భాస్వరం ధాతువుల నిష్పత్తి 2:1 ఉంటే అవి సక్రమంగా వినియోగించబడతాయి. పశువుల రక్తంలో, లీటరుకు 80-120 మి.గ్రా. కాల్షియం ఉంటుంది. రక్తంలో ఉండవలసిన ఈ కాల్షియం మోతాదును భాస్వరం ధాతువుతో పాటు ఇతర అంశాలు కూడా ప్రభావితం చేస్తాయి. కాల్షియం ధాతువు లోపం వలన పశువులలో వివిధ రకాలైన రుగ్మతలు కనిపిస్తాయి. అధిక పాల ఉత్పత్తి గల పశువుల్లో కాల్షియం లోపిస్తే పాలజ్వరం వచ్చే ప్రమాదం ఉంది. పశువు నీరసించి ఉంటుంది. ఒక్కోసారి కోమాలోకి వెళ్లి పశువు చనిపోయే ప్రమాదం ఉంది. కాల్షియం తగ్గితే పశువుకు ఇంట్రావీనస్ కాల్షియం ఇంజక్షన్లు ఇవ్వాలి. దాణాలో ఖనిజ లవణ మిశ్రమం రోజుకు 50-75 గ్రాములు కలిపి ఇవ్వాలి. **– న్యూస్‌టుడే, పొదిలి**

కనకాంబరానికి పురుగుల బెడద



తూర్పు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, తదితర జిల్లాల్లో పూలసాగు ఎక్కువ. కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందువల్ల ఆకులు ముడుచుకుని ఊదా రంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల గుండా శిలీంధ్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేపపిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనం చేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.

పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్టుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసం పీల్చడంతో ఆకులు పసుపురంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లని బూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంధ్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంధ్రానికి నులిపురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రాములు కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

అడుగుకో గొయ్యి.. అవినీతిదే పైచెయ్యి!

- రూ.కోట్ల దారికి తూట్లు
- మట్టి పాలైన ప్రజాధనం
- ఇదీ కేపీఎన్ఎం రహదారి తీరు



నలదలపూరు- దప్పళంపాడు మధ్య మరమ్మతులకు గురైన రహదారి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

ప్రజాధనం అంటే చులకన కాబోలు.. పది కాలాల పాటు నిలవాల్సిన పనులంటే లెక్కే లేదు. ఫలితంగా రూ.కోట్లు వెచ్చించి నిర్మాణంలో పర్యవేక్షణ మరిచారు. నాణ్యత లేకపోవడంతో నాలుగు నెలలకే పనుల్లోని డొల్లతనం బయట పడింది. గుత్తేదారులు పనులు మమ అనిపించారు. అధికారులేమో కమీషన్లకు కక్కుర్తి పడి బిల్లులు కట్టబెట్టారు. వెరసి రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్డు నాలుగు నెలలు తిరగకముందే బీటలు వారింది. చప్టాకో గొయ్యి.. మలుపునకో గుంతలా మారింది. రోడ్డు ఛిద్రమై పెచ్చులుగా లేచిపోతోంది. గుత్తేదారుల పనితీరు, అధికారుల పర్యవేక్షణను వెక్కిరిస్తోంది. ఇదీ కందుకూరు నుంచి పెదపవని మీదుగా వెళ్లే కేపీఎన్ఎం(కావలి- పెదపవని- నలదలపూరు- మోపాడు) రహదారి దుస్థితి. ఈ రహదారిని నిర్మించి పట్టుమని నాలుగు నెలలు తిరగకముందే అనేకచోట్ల అధ్వానంగా మారింది. నాణ్యతలోని డొల్లతనాన్ని చెప్పకనే చెబుతోంది.

కేటాయింపులు ఇలా...

- **మొదటి భాగం:** గుడ్లూరు మండలం నర్సాపురం సమీపంలోని 15.2 కి.మీ. నుంచి 22.0 కి.మీ. వరకు సుమారు రూ.4 కోట్లు
- **రెండో భాగం:** 22.0 నుంచి 33.0 కి.మీ. వరకు సుమారు రూ.6 కోట్లు
- **మూడో భాగం:** 33.0 నుంచి 40.0 కి.మీ. వరకు సుమారు రూ.3.9 కోట్లు
- **నాలుగో భాగం:** 40.0 నుంచి 46.0 వరకు సుమారు రూ.3.9 కోట్లు

పనులు చేజిక్కించుకున్న గుత్తేదారులు మొదటి, నాలుగు భాగాలను ఏడాది క్రితం పూర్తిచేయగా.. పెదపవని నుంచి నలదలపూరు అడ్డరోడ్డు వరకు ఉన్న 2, 3 భాగాల రహదారులను నాలుగు నెలల క్రితం పూర్తిచేశారు. ఈ మేరకు వీటికి సంబంధించిన బిల్లులు కూడా చెల్లింపులు చేశారు.

అసలు పనులు పర్యవేక్షించారా...?

ఈ కేపీఎన్ఎం రహదారి నాలుగు నెలల క్రితమే పూర్తయింది. అయితే ప్రస్తుతం ఆ రహదారిని చూస్తే నిర్మాణ సమయంలో అధికారులు పనులను పర్యవేక్షించారా. . లేదా అన్న అనుమానం కలుగుతుంది. ముఖ్యంగా 22వ కిలో మీటరు నుంచి 40వ కిలో మీటరు వరకు ఉన్న 2, 3 విభాగాల్లోని రహదారి అనేకచోట్ల మరమ్మతులకు గురైంది. ఒక్క భారీ వాహనం వెళ్తే చాలు పెచ్చులు పెచ్చులుగా లేచిపోతోంది. సుమారు ఏడెనిమిది ప్రాంతాల్లో పూర్తిగా గోతులమయంగా మారింది. ముఖ్యంగా చప్టా ఉన్న ప్రతిచోటా ఏదో ఒక చిన్న గుంతైనా పడింది. కొన్నిచోట్ల పూర్తిగా లేచిపోయి లోపల కంకర, మట్టి బయటపడ్డాయి.

30 కిలో మీటర్లు.. రూ.20 కోట్లు...

కందుకూరు నుంచి మోపాడు, నలదలపూరు, కళవళ్ల, పూరేటిపల్లి, చినపవని, పెదపవని, నర్సాపురం తదితర గ్రామాల ప్రజల సౌకర్యార్థం చిన్నదిగా ఉన్న రహదారిని 7 మీటర్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు గత ప్రభుత్వంలో ప్రతిపాదించి అనుమతులు పొందారు. మొత్తం దాదాపు 30 కిలో మీటర్ల పొడవున ఏర్పాటుచేసే రహదారికి రూ.20 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే సంబంధిత పనులు ఏడాది క్రితమే కార్యాచరణకు వచ్చాయి. అధికారులు ఈ రోడ్డు నిర్మాణాన్ని నాలుగు భాగాలుగా విభజించి టెండర్లు పిలిచారు.

అధికారులపై వెల్లువెత్తుతున్న విమర్శలు...

రూ.కోట్లు ఖర్చు చేసి నిర్మించిన రహదారులు కనీసం కొన్ని రోజులు కూడా నిలవడం లేదు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు పూర్తిగా తిలోదకాలిస్తుండటంతో ఇలాంటి దుస్థితి తలెత్తుతోందనే విమర్శలున్నాయి. అటువంటి రహదారులను చూసిన ప్రజలకు అసలు ఈ ప్రాంతంలో అసలు నూతన రహదారి వేశారా.. అన్న అనుమానం కలుగుతోంది. రూ.20 కోట్లతో సుమారు 30 కిలో మీటర్ల మేరకు నిర్మించిన కేపీఎన్ఎం రహదారి ప్రస్తుతం గుంతలమయంగా మారడానికి ఆర్అండ్‌బీ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణా లోపమే కారణమని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. పనులు చేపట్టే సమయంలో నిరంతరం పర్యవేక్షించి ఉంటే ఈ దుస్థితి తప్పేదని అంటున్నారు. ఉన్నతాధికారులు రహదారి నిర్మాణాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఎక్కడెక్కడ ఎలాంటి పరిస్థితంటే...

- దప్పళంపాడు నుంచి నలదలపూరు అడ్డ రోడ్డు మధ్యలో ఒక ప్రాంతంలో పెద్ద ఎత్తున గుంత ఏర్పడింది.
- నలదలపూరు అడ్డరోడ్డు వద్ద రహదారిపై ఉన్న బావిని సక్రమంగా పూడ్చకుండా ఈ రోడ్డు వేశారు. దీంతో బావి ఉన్న ప్రదేశంలో కుంగిపోయింది. ఇదేవిధంగా అనేకచోట్ల రహదారి అక్కడక్కడా లేచిపోయి గుంతలు ఏర్పడ్డాయి. దీనికితోడు అంచుల్లో నాసిరకం మట్టి తోలడంతో చిన్నపాటి వర్షానికే అది కొట్టుకుపోయింది. ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణం విషయంలో అధికారుల పర్యవేక్షణ లేమి స్పష్టంగా కనిపిస్తోంది.



నలదలపూరు అడ్డరోడ్డులో బావి వద్ద కుంగిన రహదారి



పూరేటిపల్లి సమీపంలోని చప్టా వద్ద ఏర్పడిన గుంత

రసవత్తరంగా గుంటూరు, కడప మ్యాచ్

- తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంలో గుంటూరు
- ఏడు వికెట్లు తీసిన కడప బౌలర్ అల్తాఫ్ హుస్సేన్

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఏసీఏ అండర్-16 గ్రూప్-బి క్రికెట్ టోర్నీలో భాగంగా ఒంగోలు శర్మ కళాశాల మైదానంలో గుంటూరు, కడప జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఆసక్తికరంగా సాగుతోంది. రెండో రోజైన బుధవారం మ్యాచ్ పలు మలుపులు తిరిగింది. తొలి ఇన్నింగ్స్‌లో కడపను తక్కువ స్కోరుకే కట్టడి చేసిన గుంటూరు జట్టు ఆధిక్యంలో ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టును కడప జిల్లాకు చెందిన కుడిచేతివాటం స్పిన్నర్ అల్తాఫ్ హుస్సేన్ దెబ్బతీశాడు. అద్భుతమైన బౌలింగ్‌తో ఏకంగా ఏడు వికెట్లు తీసి బెంబేలెత్తించాడు. మ్యాచ్‌కు గురువారం చివరిరోజు.

గుంటూరుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం

నాలుగు వికెట్ల నష్టానికి 52 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన కడప జట్టు 84.2 ఓవర్లలో 136 పరుగులకు కుప్పకూలింది. గుంటూరు జట్టు బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేస్తూ కడప జట్టు బ్యాట్స్‌మెన్‌ను కట్టడి చేశారు. ఈ జట్టులో ఎస్.అల్తాఫ్‌హుస్సేన్ 33 పరుగులు చేయగా, ఎస్ ఎండీ అబ్బాస్ 31 పరుగులు చేశాడు. ఎస్.అదిల్ హుస్సేన్ 11 పరుగులతో అజేయంగా నిలిచాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్ పెద్దగా రాణించకపోవటంతో కడప జట్టు స్వల్ప స్కోరుకే పరిమితమైంది. గుంటూరు బౌలర్లలో జి.కార్తీక్, వి.సాయిఅఖిల్, పి.అక్షయ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. గుంటూరు జట్టుకు 36 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.

గడగడలాడించిన అల్తాఫ్ హుస్సేన్

తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించామనే ఆనందం గుంటూరు జట్టుకు ఎంతోసేపు నిలువలేదు. కడప బ్యాటింగ్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన అల్తాఫ్ హుస్సేన్ తన ఆఫ్‌స్పిన్ మయాజాలంతో ఏకంగా ఏడు వికెట్లు పడగొట్టి గుంటూరు జట్టును బెంబేలెత్తించాడు. ఇతని ధాటికి గుంటూరు జట్టు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. రెండోరోజు ఆట ముగిసే సమయానికి 34.4 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. ఈ జట్టులో మహిమ కుమార్ 28, కార్తిక్ రెడ్డి 18, అభిషేక్ 15 పరుగులు చేసి ఔటయ్యారు. షేక్ రషీద్ 11 పరుగులతో అజేయంగా క్రీజ్‌లో ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో కలుపుకుని గుంటూరు జట్టు 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. కడప రెండో ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంది. దీంతో మ్యాచ్ రసవత్తరంగా మారింది. ఈ మ్యాచ్‌లో ఫలితం తేలే అవకాశాలు కనిపిస్తున్నాయి.



ఏడు వికెట్లు తీసిన కడప బౌలర్ అల్తాఫ్ హుస్సేన్



గుంటూరు, కడప జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లోని దృశ్యం



క్లబ్ పనితీరును ఉపాధ్యాయులకు వివరిస్తున్న మణిరాజ్

ఆంగ్లమాధ్యమ క్లబ్ ప్రారంభం

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని మహమ్మదాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లాలోనే మొట్ట మొదటిసారిగా దాతల సాయంతో ఆంగ్ల మాధ్యమ క్లబ్ ప్రారంభమైంది. ఈ క్లబ్‌ను బుధవారం ప్రధానోపాధ్యాయుడు రమణయ్య ప్రారంభించగా, మండలంలోని 8 ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆంగ్ల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకుడు బి.మణిరాజ్ మాట్లాడుతూ.. ఆంగ్లభాషపై విద్యార్థులు పట్టు సాధించేలా సులభ పద్ధతిలో బోధన చేసే విధానాలను వివరించారు. అందరికి అందుబాటులో ఉండేలా రూ.20వేల విలువచేసే బోధనోపకరణాలు, ఆంగ్ల నిఘంటువులను క్లబ్‌లో ఏర్పాటు చేశామన్నారు. కనిగిరికి చెందిన ఓ దాత బోధనోపకరణలు, సౌండ్‌సిస్టమ్‌ను అందచేశారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఆంగ్లంలో పట్టు సాధించేలా క్లబ్ ప్రారంభించడం ఎంతో అభినందనీయమని సభకు హాజరైన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి.రామిరెడ్డి, జివి.సురేష్‌బాబు, విజయలక్ష్మి, ముంతాజ్‌బేగం, బి.సుబ్బారావు తదితర ఉపాధ్యాయులు అన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు గడువు పొడిగింపు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆర్ఐవో పి.మనోహర్‌బాబు తెలిపారు. నేరుగా ప్రవేశాలకు హాజరయ్యే ప్రైవేట్ అభ్యర్థులు ఈ నెలాఖరులోపు రూ.వెయ్యి చొప్పున బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్, ఏపీ పేరుతో డీడీ తీయాలని వివరించారు. మొదటి ఏడాది ప్రవేశాలు పొందిన విద్యార్థుల వివరాలను జ్ఞానభూమి పోర్టల్‌లో నమోదు చేయాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నిధులు వృథా..
పనులు చూస్తే వ్యథ

- అలంకారప్రాయంగా నీటి తొట్టెలు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- లక్ష్యాల సాధనలోనూ మందగమనం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే:

తీవ్ర వర్షాభావ పరిస్థితులు... అడుగంటిన చెరువులు.. ప్రమాదకర స్థితిలోకి పడిపోయిన భూగర్భ జలాలు.. గుక్కెడు నీటికి మనుషులే అల్లాడిపోతున్న పరిస్థితి. ఇక మూగ జీవుల సంగతి వేరే చెప్పాలా! అందుకే పరిస్థితి తీవ్రతను గుర్తించిన ప్రభుత్వం- మూగజీవాలకు ఉపశమనం కల్పించేందుకు గ్రామాల్లో నీటి తొట్టెల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అవసరమైన నిధులను ఉపాధిహామీ, వాటర్‌షెడ్ పథకం నుంచి కేటాయించింది. ప్రభుత్వ ఆశయం మంచిదే అయినా.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేమి, సిబ్బంది నిర్లిప్తత, ప్రజాప్రతినిధుల అనాసక్తి.. వెరసి నిర్మాణ లక్ష్యాలు కాగితాలకే పరిమితం కాగా- నిర్మించిన పశువుల నీటి తొట్టెలు అక్కరకు రాకుండా పోయాయి. రూ.కోట్ల ప్రజాధనం వృథాగా మారింది.

లక్ష్యం: బహిరంగ ప్రదేశాల్లో, ముఖ్యంగా పశువులు అధికంగా సంచరించే ప్రాంతాల్లో.. వాటి దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెలను నిర్మించాలి. గ్రామంలో పెద్దలను, పశుపోషకులను సమావేశపరిచి ఎక్కడ ఉపయోగకరంగా ఉంటుందో నిర్ణయించి.. నీటి వనరు అందుబాటులో ఉందో లేదో పరిశీలించి అన్ని అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో నీటి తొట్టెలు నిర్మించాలి.

నిధులు: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంతోపాటు వాటర్‌షెడ్ నిధుల ద్వారా నీటి తొట్టెల నిర్మాణానికి నిధులు కేటాయించారు. ఒక్కో దానికి సుమారు రూ.24వేల చొప్పున ఖర్చు మంజూరు చేస్తారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పశువైద్యాధికారులు సమన్వయంతో పనుల నిర్వహణ- పర్యవేక్షణ బాధ్యత తీసుకునేలా మార్గదర్శకాలు జారీ చేశారు.

పనులు: జిల్లాలో ఇప్పటి వరకూ మొత్తం 1,211 పశువుల నీటి తొట్టెల నిర్మాణ పనులు పూర్తి చేశారు. ఇందులో జాతీయ ఉపాధిహామీ పథకం కింద 518, వాటర్‌షెడ్ పథకం కింద 693 నిర్మించారు. మొత్తం రూ.2.61 కోట్లు ఖర్చు చేశారు. ఇంత వరకూ బాగానే ఉన్నా.. వినియోగంలోనే తేలిపోయింది. కొన్ని గ్రామాల్లో తొట్టెలు నిర్మించిన దగ్గర బోర్లు వాడుకలో లేకపోగా, మరికొన్ని చోట్ల నీటి సరఫరా అనుసంధాన పనులు చేయకుండా వదిలేశారు. కొన్ని గ్రామాల్లో నాణ్యత లోపం కారణంగా నీరు నిలవని పరిస్థితి నెలకొంది. ఫలితంగా మొత్తంగా ఎక్కువ భాగం నీటి తొట్టెలు క్షేత్రస్థాయిలో నిరుపయోగంగా మారాయి.

పొన్నలూరు పంచాయతీ పరిధిలోని రావులకొల్లు అడ్డరోడ్డు వద్ద నిర్మించిన తొట్టెలో వ్యర్థాలు నిండిపోయాయి. గొర్రెలు, మేకల కాపరులు బోరు వద్దనే ఉన్న గట్టుకు నీరు కొట్టుకుని పశువులకు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది.

- సింగరాయకొండ మండలం బింగినపల్లె, ఊళ్లపాలెం గ్రామాల్లో నిర్మించిన పశువుల నీటి తొట్టెలు నిర్వహణ లోపంతో ఏడాదికే నిరుపయోగంగా మారాయి.
- గిద్దలూరు మండలం ముండ్లపాడు, గురుజుపల్లె గ్రామాల్లో నిర్మించిన తొట్టెలు అలంకారప్రాయంగా మారాయి.

నత్తనడకే...

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గత ఏడాదిగా జిల్లాలో 2,630 నీటి తొట్టెలు నిర్మించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకూ అందులో 1,211 మాత్రమే నిర్మించారు. ఇంకా సగానికి పైగా నిర్మించాల్సి ఉంది. వేసవిలోనే పూర్తి చేయాలనుకున్నా.. పనులు నత్తతతో పోటీపడుతున్నాయి. మిగిలిన తొట్టె నిర్మాణాలు సత్వరం పూర్తి చేయడంతోపాటు కట్టిన వాటిని వాడుకలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని పశుపోషకులు కోరుతున్నారు.



పొన్నలూరులోని రావులకొల్లు అడ్డరోడ్డు వద్ద తొట్టె అనుకూలంగా లేకపోవడంతో బోరు గట్టు వద్ద దాహం తీర్చుకుంటున్న మేకలు, గొర్రెలు

- ఉపాధి పథకం కింద ఒంగోలు మండలం సర్వేరెడ్డిపాలెం నుంచి టంగుటూరు మండలం కొణిజేడుకు వెళ్లే మార్గంలో కొండ ప్రాంతంలో నీటి తొట్టె నిర్మించారు. నిర్మించి అయిదు నెలలు గడిచినా బోరు నుంచి ఇంత వరకూ నీటి సరఫరాకు అనుసంధాన పనులు చేయలేదు. దీంతో అలంకార ప్రాయంగా మారింది.



సర్వేరెడ్డిపాలెం సమీపంలో చేతిపంపు, నీటితొట్టెకు గొట్టం అనుసంధానించకపోవడంతో అలంకారప్రాయంగా మారిన దృశ్యం

- పొన్నలూరులోని చెన్నుపాడు అడ్డరోడ్డు వద్ద తొట్టె లోతు ఎక్కువగా ఉండటంతో పశుపోషకులు దానికి సరిపడా నీరు కొట్టలేక వదిలేశారు. దాంతో నిరుపయోగంగా మారింది. చెన్నుపాడు పొలాల్లో నూతనంగా నిర్మించిన తొట్టెకు నీరు వెళ్లేందుకు వీలుగా చేతి పంపు వద్ద అనుసంధానం చేయలేదు. దాంతో అలంకార ప్రాయంగా మారింది.



పొన్నలూరులోని చెన్నుపాడు అడ్డరోడ్డు వద్ద తొట్టె నిర్మాణం లోతు ఎక్కువగా ఉండటంతో నీరు కొట్టలేక నిరుపయోగంగా మారిన తొట్టె

వినియోగంలోకి తెస్తాం



వేసవి దృష్ట్యా పశువులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నీటి తొట్టెలు నిర్మించాం. కొన్ని ప్రాంతాల్లో వాడుకలో ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో నీటి వనరు లేక నిరూపయోగంగా ఉన్న మాట వాస్తవమే. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇంకా పశువులకు పొలాల్లో నీటి సమస్య ఉంది. అన్ని తొట్టెలను వాడుకలోకి తీసుకువచ్చేలా సిబ్బందికి ఆదేశాలు ఇస్తాం. మిగతా వాటిని కూడా త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం.

- భవాని, అదనపు పీడీ, డ్వామా

పారా మెడికల్ కోర్సుల పునరుద్ధరణ

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పారా మెడికల్ కోర్సులను పునరుద్ధరిస్తూ, సంబంధిత ఉద్యోగాల పునరుద్ధరణకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసిందని ప్రభుత్వ ఒప్పంద అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరకుంట సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారన్నారు. రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో 130 మంది ఉద్యోగుల సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీజే గాంధీల సేవలను సంఘం మరవరాదన్నారు.

18న కందుకూరులో యువజనోత్సవాలు

ఒంగోలు సంతపేట, న్యూస్‌టుడే: స్టెప్, జిల్లా యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కందుకూరులో డివిజన్ స్థాయి యువజనోత్సవాలు ఈ నెల 18న నిర్వహించనున్నట్లు స్టెప్ సీఈవో బి.రవి తెలిపారు. యువ కళాకారులకు సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కందుకూరులోని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఉత్సవాలు జరుగుతాయన్నారు. గ్రూప్ ఈవెంట్స్‌లో ఫోక్ డ్యాన్స్, ఫోక్ సాంగ్, ఏకపాత్రాభినయం, వ్యక్తిగత విభాగంలో ఎలక్యూషన్, క్లాసికల్ ఓకల్, హిందుస్థాని కర్నాటిక్, క్లాసికల్ డ్యాన్స్(మణిపురి, ఒడిస్సి, భరతనాట్యం, కథక్, కూచిపూడి), క్లాసికల్ ఇన్‌స్ట్రుమెంట్(సితార, ఫ్లూట్, తబలా, వీణ, మృదంగం), హార్మోనియం, గిటార్) విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. 15 నుంచి 29 సంవత్సరాల వయస్సుగల వారు పోటీలకు అర్హులన్నారు. కళాశాలలో లేదా ఎంపీడీవో కార్యాలయంలో ఆసక్తిగల అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.



జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. మృగశిర నక్షత్రం దశమి తిథి. ఉదయం ఆరు గంటలకు అభిషేకం, మధ్యాహ్నం, 1.00 నుంచి 1.30 గంటల వరకు పంచ హారతులు, 1.30 నుంచి 2.00 వరకు స్వల్ప విరామం ఉంటుంది. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఆలయ శుద్ధికి దర్శనాలు నిలిపి వేస్తారు. రాత్రి 7.00 నుంచి 7.45 గంటలకు ప్రదోష కాలార్చన అనంతరం ఆలయ తలుపులు మూసివేస్తారు. నిత్యాన్నదాన పథకం ద్వారా 50 మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు వేద పండితులు వంగల హరిశంకరావధాని తెలిపారు. షిర్డీ సాయిబాబా మందిరంలో అన్నదానం చేస్తారు.

– న్యూస్‌టుడే, శింగరకొండ(అద్దంకి)



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT